www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

31 YEARS

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 116 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | FRIDAY, 08 AUGUST 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

"42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్"

**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**

**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**

**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల ప్రక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు

మిగతా 2లో

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి



- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని

...(మిగతా 2లో)

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



**చేనేత ఉపాధి మాత్రమే కాదు... వారసత్వ కళ**

**పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్దర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు

...(మిగతా 2లో)

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్.. రాజ్యసభ ఎంపీగా జులైలో ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'థగ్‌లైఫ్'తో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చారు.

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

**షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్షించేలా చర్యలు**

**జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం**



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
సినిమా షఉటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు.

## నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
నగరంలో మరోమారు భారీగా గంజాయి పట్టుబడింది. ఇటీవల దాడులుచేయడంతో పాటు కూపీ లాగడంతో పాటు పలుచోట్ల నిఘా పెట్టారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. నగరంలోని చైతన్యపురిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి లభించడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. వాటిని విక్రయిస్తున్న వ్యక్తులు చిక్కారు. వారి నుంచి 11.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురిలో భూక్య శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతడి నుంచి 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

**సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది. మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది.

# బీసీ రిజర్వేషన్ల కోసం తుది వరకు పోరాడుతాం

**కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

- అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం
- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**
రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ

...(మిగతా 2లో)

## నర్సంపేట కెఎస్ఆర్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక



**నర్సంపేట, ఆగస్టు 07 (ప్రజాధర్బార్):** స్థానిక కెఎస్ఆర్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి గట్టి శశివర్ధన్ రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో జరిగిన అండర్-8 విభాగం 60 మీటర్ల పరుగు పందెం జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. జనగామలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శశివర్ధన్ పాల్గొననున్నారని పాఠశాల ఛైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఛైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ రాకేష్, పీఈటీ భూక్య చందులాల్, కోచ్ జి. శ్రీశైలం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్,ఆగస్టు7(ప్రజాదర్బార్, ప్రతినిధి)** వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పశువైద్యులతో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, పశు రైతులు తమ పశు వులకు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అంబాజీ, ఎంపిడిఓ రాధా రాథోడ్, పశువైద్య అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



**యాదాద్రి(బీబీనగర్) ఆగస్టు 07 (ప్రజాదర్బార్)** బీబీనగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు అందు బాటులో లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు బీబీనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో కుల దృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలపై దరఖాస్తులు పెట్టుకొని ఎన్నో రోజులైతున్న వారు అందుబాటులో లేకపోవడంతో కళాశాలలో స్కాలర్షిప్ కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆదాయ మరియు కుల దృవీకరణ పత్రాలను వెంటనే విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఎమ్మార్వో మరియు ఆర్ఐ లు విద్యార్థుల కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నాం

**-పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**పినపాక, ఆగస్టు 07, ప్రజాదర్బార్:** పినపాక మండలంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆయన పినపాక మండలం బెస్తగూడెం గ్రామంను సెక్రెటరీ అశోక్ తో కలిసి పరిశీలించారు. బెస్తగూడెం గ్రామంలో గతంలో భగీరథ కనెక్షన్ లేకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సహకారంతో నివేదిక తయారు చేశామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆ గ్రామానికి తాగునీరు అందిస్తామని తెలియజేశారు. మిషన్ భగీరథ నీటిని వృధా చేయవద్దని, కచ్చితంగా మీరు వృధా కాకుండా నల్లాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు సురక్షితమని కచ్చితంగా వాటిని త్రాగవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవం



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఆగస్టు 7.** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులు భీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



## ఒక గ్రామం ఒక దిశ అభివృద్ధికి
# రూపకల్పన రాయికల్ గ్రామం



**మాజీ ఎంపిటిసి అరుణ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు శ్రీనివాస్**

**రాయికల్ మహిళా సంక్షేమానికి రూ. 4.33 లక్షల రుణం మంజూరు**

**సంకల్పం నుంచి సాకారం వైపు**

**మహిళల చేతుల్లో అభివృద్ధి దీపం**

**షాద్ నగర్ 7 ఆగస్టు (ప్రజాదర్బార్):-** మహిళా సంఘాల పట్ల గత పాలకుల అనాలోచిత వైఖరి కొత్త పాలనలో మార్పు స్పష్టంగా కాంగ్రెస్ ప్రభుత్వ పౌర సంక్షేమం పట్ల నిబద్ధతకు నిదర్శనంగా, ఫరూక్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామానికి మొత్తం రూ. 4,33,000/- వడ్డీ లేని రుణాలు మంజూరు చేయబడ్డాయి. మండలంలో ఇదే మొట్టమొదటి గ్రామంగా ఈ స్థాయిలో మహిళా సంఘాలకు రుణాల మంజూరు ద్వారా, మహిళల ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోంది. గత దశాబ్దకాలంలో కనిపించని విధంగా మహిళా సంఘాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందిస్తూ, వాటి అమలులో రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా ముందుకు సాగుతోంది. గత ప్రభుత్వ పాలనలో మహిళా సంఘాలు, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ అరుణ వెంకట్ రెడ్డి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయికల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు నేరుగా జమ చేయబడతాయని పేర్కొన్నారు. గత ఏడాది మహిళా సంఘాలకు రూ. 119 కోట్లు విడుదల చేయడం జరిగింది అని వివరించారు. ఇంటి యజమానిగా మహిళ ఉంటే, ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ నాయకత్వంలో ఎన్నికల హామీలను వరుసగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమ పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మహిళల అభివృద్ధి కోసం మరిన్ని పథకాలను తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ రుణాల మంజూరుతో రాయికల్ గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధికి బలమైన మద్దతు లభించనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సీనియర్ సిటిజన్ సలహాలు సమాజానికి చాల ముఖ్యం

**- బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**



**మేడిపల్లి,ఆగస్టు07(ప్రజాదర్బార్) :** సమాజానికి సీనియర్ సిటిజన్ సలహా సూచనలు చాల ముఖ్యమని బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. గురువారం నగర పరిదిలోని మారుతీ నగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్రంలోని సినియర్ సిటిజెన్స్ అందరికి అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కి గుర్తింపు కార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి, సీనియర్ సిటిజన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సిగ్ రావు, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డిలు హాజరై గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరాలలో సీనియర్ సిటిజన్స్ కు కావల్సిన సదుపాయాలు కల్పించి వారిని గౌరవించుకోవడంతో పాటు మనకు కావల్సిన సమాచారం వారి నుండి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ సంఘం అధ్యక్షులు బిక్షపతి, సెక్రటరీ జగనాథ్ పెద్ద ఎత్తున సినీయర్ సిటీజెన్స్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలు

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు07(ప్రజాదర్బార్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం వికారాబాద్ లోని సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరిల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టైలెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.





## బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్గేకు సీఎం వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రీస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను, లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ు ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు.

## సంపాదకీయం

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005–2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ–జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980–85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# తల్లి పాలే పిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరం

## -ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో ఐసిడీఎస్ విస్తృత అవగాహన కార్యక్రమాలు



**కొందుర్గు, ఆగస్టు 7 (ప్రజాదర్బార్):–** మాతృదినమైన ఈ వారంలో, తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేసే కృషిలో భాగంగా కొందుర్గు మండల పరిధిలోని పలు గ్రామాల్లో "ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉత్తరాస్‌పల్లి, మహదేవ్‌పూర్, మూట్పూర్, టేకులపల్లి, బైరంపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగాయి. ఈ సందర్భంగా ఐసిడీఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలను ఇచ్చే మంచి అలవాటు ప్రతి తల్లిలో ఉండాలని, ఇది పిల్లలకు ఆరోగ్యానికి రక్షకవలయంగా మారుతుంది. తల్లి పాలు అమృతంతో సమానం. ఇది శిశువుని పలు వ్యాధుల నుండి రక్షిస్తాయి' అని తెలిపారు.

అలాగే, తల్లి పాల వల్ల పిల్లల్లో ఇమ్యూనిటీ పెరిగి, శారీరక – మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. మొట్టమొదటి ఆరునెలల పాటు మాత్రమే తల్లి పాలే పిల్లకు పూర్తిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్లు శారద, వినోద, అనురాధ, భారతి, పార్వతమ్మలు చురుకుగా పాల్గొని తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై వివిధ రూపాల్లో అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, స్థానిక తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటైన శిబిరాల్లో పోస్టర్లు, వివరాల ప్రదర్శనలు, సమ్మేళనాలు నిర్వహించడంతో పాటు తల్లులతో ముచ్చటించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇది స్థానికులలో మంచి చైతన్యం తీసుకొచ్చిందని అధికారులు తెలిపారు. ఐసిడీఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది కలిసి గ్రామాల్లో తల్లి పాల మీద వెలుగు చిందించేందుకు తీసుకున్న ఈ యత్నం అభినందనీయమని, ఇది భవిష్యత్తు తరాలకు ఆరోగ్య బలాన్ని కలిగించనుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

# కీ॥శే చీకటిమర్ల విశ్వనాధం గుప్తా సేవలు మరవలేనివి

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు 07 (ప్రజాదర్బార్)** వికారాబాద్ పట్టణానికి చీకటిమర్ల విశ్వనాధం గుప్తా సేవలు మరవలేనివని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ చీకటిమర్ల విశ్వనాధం గుప్తా ప్రథమ వర్ధంతి సంస్మరణ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రథమ వర్ధంతి సందర్భంగా చీకటిమర్ల విశ్వనాధం గుప్తా చిత్రపటానికి పులామాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఒక మనిషి ఎన్ని రోజులు బ్రతికమన్నది గొప్ప కాదని,వారు చేసిన మంచి ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గా



ఆయన చేసిన సేవలు మరో 20 సంవత్సరాలు పట్టణ ప్రజలు గుర్తు ఉంటుందన్నారు.తన ప్రాంతానికి మేలు చేయాలనే లక్ష్యంతో ఆయన పని చేశారని అన్నారు. పేద విద్యార్థులకు విద్యను అందించాలనే ఉద్దేశంతో సరస్వతి శిశు మందిర్,ఎస్ఏపి కళాశాల ఏర్పాటులో ఆయన కృషి ఉందన్నారు.శివరాం నగర్ లోని కాలనీ ప్రజలకు పక్క ఇండ్లు కట్టించారని తెలిపారు.విలువలు, క్రమ శిక్షణతో కూడిన నాయకుల్లో విశ్వనాదం గుప్తా ముందు వరుసలో ఉంటారని ,నేటి యువత ఆయన అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి,నాయకులు సత్యనారాయణ,రెడ్యా నాయక్,కిషన్ నాయక్,చందర్ నాయక్,గాయత్రి లక్ష్మణ్,రాం చందర్ రెడ్డి,సురేష్,మాన్ సింగ్,భాస్కర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,అనంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కబ్జాకు గురవుతున్న కుంటలు,చెరువులు..?

**కుంట పై ఉన్న కట్టను తొలగించిన ప్రైవేటు వ్యక్తులు..!!**

**అధికార పార్టీ నాయకులే కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపణ.**

**కబ్జాకు గురైన కుంటను పరిశీలించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**హుస్నాబాద్ ఆగస్టు 7 (ప్రజాదర్బార్)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో గాండ్ల వారి కుంట ను కొందరు ప్రవేట్ వ్యక్తులు కట్టని తొలగించి, కుంటను పూడ్చడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు ఈ విషయంపై తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గురువారం సముద్రాల గ్రామాన్ని సందర్శించడం జరిగింది.అనంతరం మాజీ ఎమ్మెల్యే



సతీష్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ మిషన్ కాకతీయ పెట్టి చెరువులు పూడిక తీసి రైతులకు నీరు ఇస్తే ప్రస్తుత ప్రభుత్వ నేతలు చెరువులను పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కట్టను పునర్నిర్మించాలని కట్టకు పెట్టిన హరితహారం ఈత చెట్లను నాటించి దీనికి కారకులైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు ముదిరాజ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బైంసా సబ్ కలెక్టర్‌గా సాంకేత్ కుమార్

**- బాసర అమ్మవారి సన్నిధిలో పూజలు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసిన బైంసా సబ్ కలెక్టర్**



**నిర్మల్, ఆగస్టు 7 (ప్రజాదర్బార్, ప్రతినిధి)** బైంసా సబ్ కలెక్టర్‌గా సాంకేత్ కుమార్ గురువారం బాధ్యతలను చేపట్టారు. ముందుగా బాసర అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైంసాకు చేరుకున్నారు. బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి నుండి ఆయన బాధ్యతలను తీసుకున్నారు.

**జిల్లా కలెక్టర్ కలిసిన సబ్ కలెక్టర్**

బైంసా సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా సంకేత్ కుమార్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పుష్పగుచ్ఛన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు.

# ఎంపీడీఓ ఆఫీసు ఆవరణలోని దుకాణాల వేలంకు అవకాశం

**దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ : 11.08.2025**

**ఎంపీడీఓ బన్సీలాల్**



**షాద్ నగర్ 7 ఆగస్టు (ప్రజాదర్బార్):–** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ అవరణలోని దుకాణ సముదాయంలోని దుకాణాల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీ 11.08.2025 నాటితో ముగియనుంది అని ఎంపీడీఓ బన్సీలాల్ తెలియజేసారు.దుకాణాలను అద్దెకి ఇచ్చేందుకు సీల్డ్ టెండర్ల ద్వారా తేదీ 12.08.2025 నాడు వేలం నిర్వహించి దుకాణాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.వేలంలో పాల్గొనే వారు ఎంపీడీఓ, ఎంపీపీ ఫరూఖ్ నగర్ పేరు పై రూ . 1000 /– డిడి చెల్లించి దరఖాస్తు ఫారని ఎంపీడీఓ కార్యాలయములో అందించాలన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ముఖ్యఅతిథిగా హాజరైన సుక్యా నాయక్**

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన ఆయా గ్రామస్తులు**



**కొత్తూరు ఆగస్టు 07 (ప్రజా దర్బార్):** ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డును కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నందిగామ మండలం మేకగూడ గ్రామనీకి చెందిన సుక్యా నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.14 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం పరిధిలోని మేకగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సంఘీ గూడ, ధర్మే తండా, కోయిల్ బావి తాండ నాలా అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ యువనేత సుక్య నాయక్ తోపాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, జంగయ్య, నరసింహ, సత్తయ్య, యాదయ్య, శీను,రామచంద్రి, జంగయ్య, సత్యం, శంకరయ్య, శ్రీశైలం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే పిల్లల ఆరోగ్యానికి శ్రేయస్కరం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి**

**- ఇన్ముల్ నర్వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు**



**కొత్తూరు, ఆగస్టు 07(ప్రజా దర్బార్):** తల్లిపాలే పిల్లలు ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి సూచించారు. గురు వారం కొత్తూరు మండలం లోని ఇన్ముల్ నర్వ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ శిశు వుల ఆరోగ్యంపట్ల తల్లులు అశ్రద్ధ చూపొద్దని అన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవతి కిశోర బాలికలు, గర్భవతులు, బాలింత, నవజాత శిశువులు, చిన్నారుల మనుగడ, పౌష్టిక ఆహారం, పోషణ, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలపై పలు సలహాలు, సూచనలను తెలియజేశారు. పుట్టిన శిశువుకు ఆరునెలల పాటు తల్లి పాలే శ్రేయస్కరమన్నారు. తల్లి పాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెంపుదలకు దోహదపడుతుందన్నారు. రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఆరునెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ముల్ నర్వ పంచాయతీ కార్యదర్శి నర్సింలు, నాట్కో క్లస్టర్ సూపర్వైజర్ ఉమా రాణి, నాట్కో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ ఉపాద్యాయులు రత్నమ్మ, యాదమ్మ, శోభా రెడ్డి,ఇందిర, నాట్కో ఉపాధ్యాయురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES

3వ అంతస్తు, బిల్డింగ్ నెం: 306, మిలీనియం బిజినెస్ పార్క్, రమదా హెూటల్ ఎదురుగా, TTC ఇండస్ట్రియల్ ఏరియా, సెక్టార్ – 2, మహాపే, నవీ ముంబై – 400705, ఫోన్ నెం.: 0912249116300

**బంగారు ఆభరణాల కోసం తుది వేలం మరియు విక్రయ నోటీసు**

క్రింద పేర్కొన్న ఖాతాలు గడువు ముగిసినవని, రుణగ్రహీతలు/ఖాతాదారులు HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("కంపెనీ") పంపిన కమ్యూనికేషన్ మరియు నోటీసుకు ప్రతిస్పందించలేదని / పాటించలేదని, రుణగ్రహీతలు/ఖాతాదారులు రుణగ్రహీతలు సంతకం చేసిన/అంగీకరించిన క్రింద పేర్కొన్న రుణానికి సంబంధించిన పత్రాల ప్రకారం రుణగ్రహీత తన/ఆమె/వారి బకాయిలను క్లియర్ చేయమని అభ్యర్థించారని (అటువంటి పత్రాలు, సమిష్టిగా "రుణ ఒప్పందం") మరియు అందువల్ల దాని నిబంధనల ప్రకారం డిఫాల్ట్ అయ్యారని ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. ప్రతిజ్ఞదారుగా తన హక్కులను వినియోగించుకుని, ప్రతిజ్ఞను అమలు చేయాలని మరియు అందువల్ల కంపెనీకి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను బహిరంగ వేలం నిర్వహించి, వాటిని విక్రయించడం మరియు రుణగ్రహీత(లు) కలిగి ఉన్న బకాయిలను తిరిగి పొందడం కోసం రుణానికి భద్రతగా ఉంచాలని కంపెనీ నిర్ణయించింది. వేలం 18-08-2025 న / తర్వాత క్రింద పేర్కొన్న HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ స్థానిక శాఖలో ఉదయం 11.00 గంటల నుండి క్రింద పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీ మరియు శాఖలలో నిర్వహించబడుతుందిబీ–

| రుణ. నం | వినియోగదారుని పేరు | రుణం తేదీ | గడువు ముగిసిన మొత్తం | శాఖ పేరు |
|---|---|---|---|---|
| 51676137 | అంబాదాస్ పవార్ | 11-07-2024 | 27383 | హైదరాబాద్-అత్తాపూర్ |
| 59939167 | జరుపుల సత్యం | 08-01-2025 | 12631 | హైదరాబాద్-అత్తాపూర్ |
| 61705521 | సోడాబత్తిన లోకేశ్వర్ రావు | 24-02-2025 | 17990 | హైదరాబాద్-అత్తాపూర్ |
| 62544334 | ఫిరోజ్ హుస్సేన్ | 12-03-2025 | 24421 | హైదరాబాద్-దిల్ సుఖ్ నగర్ |
| 62589381 | ఫిరోజ్ హుస్సేన్ | 13-03-2025 | 72741 | హైదరాబాద్-దిల్ సుఖ్ నగర్ |
| 34114998 | కాశీబట్ల వెంకటలక్ష్మి నాగప్రత్యూష | 05-05-2023 | 21628 | హైదరాబాద్-హబ్సిగూడ |
| 55684507 | సోనూ గుప్తా | 07-10-2024 | 42892 | హైదరాబాద్-కుకట్పల్లి |
| 61951661 | యర్రం ప్రేమలత | 27-02-2025 | 17700 | హైదరాబాద్-కుకట్పల్లి |
| 51057462 | మల్లేపల్లి లత | 26-06-2024 | 18568 | హైదరాబాద్-ఆర్టీసీ ఎక్స్ రోడ్ |
| 59978240 | అఫ్రీన్ తబస్సుమ్ | 10-01-2025 | 20466 | హైదరాబాద్-ఆర్టీసీ ఎక్స్ రోడ్డు |
| 56017068 | నల్లాన్ చక్రవర్తుల లక్ష్మణాచార్యులు | 14-10-2024 | 9038 | హైదరాబాద్-ఉప్పల్ |
| 62031481 | లోలావత్ వీణ | 01-03-2025 | 42383 | హైదరాబాద్-ఉప్పల్ |
| 61384623 | దైతాలా అనిత | 12-02-2025 | 22854 | హైదరాబాద్-ఉప్పల్ |
| 59615420 | మెగావత్ శ్రీకాంత్ | 31-12-2024 | 5870 | హైదరాబాద్-వనస్థలిపురం |
| 62584730 | బోడ శేఖర్ | 13-03-2025 | 9054 | హైదరాబాద్-వనస్థలిపురం |
| 46801601 | షేక్ నసీర్ | 26-03-2024 | 150409 | సూర్యాపేట |
| 50435250 | జానీ బేగం అన్నారు | 10-06-2024 | 31987 | సూర్యాపేట |
| 62581806 | యథాకుల నాగమణి | 13-03-2025 | 8119 | సూర్యాపేట |
| 61990202 | పిడమర్తి సందీప్ | 27-02-2025 | 16545 | సూర్యాపేట |
| 61984543 | బట్టు శంకర్ | 27-02-2025 | 8333 | సూర్యాపేట |
| 61660534 | పెరుమాళ్ల ప్రీతి | 19-02-2025 | 12107 | సూర్యాపేట |
| 60719539 | షేక్ అజీజ్ | 27-01-2025 | 15765 | సూర్యాపేట |

వేలం "ఎక్కడ ఉన్నా అక్కడ ఉన్నట్లుగానే" మరియు "ఎక్కడ ఉన్నా అక్కడ ఉన్నట్లుగానే" అనే ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు కంపెనీ ఆ బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా మూల్యాంకనానికి సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యం లేదా హామీలు ఇవ్వడం లేదు మరియు ఇవ్వదు. బిడ్ వేసే ముందు ఆ బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెటేజ్, బరువు లేదా మూల్యాంకనం గురించి ధృవీకరించడం, పరిశీలించడం మరియు తమను తాము సంతృప్తి పరచుకోవడం సంభావ్య కొనుగోలుదారుడి ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత మరియు అటువంటి ప్రయోజనం కోసం సంభావ్య కొనుగోలుదారులు వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు నిపుణుల సలహాతో లేదా లేకుండా వారి స్వంత ఖర్చు మరియు ఖర్చుతో మరియు పైన పేర్కొన్న చిరునామాలో బంగారు ఆభరణాలను పరిశీలించవచ్చు. ఈ విషయంలో కంపెనీ నిర్ణయించడానికి తగిన కనీస రిజర్వ్ ధరకు అన్ని బిడ్‌లు లోబడి ఉంటాయి. అటువంటి వేలం ప్రకారం వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఏదైనా ఉంటే) కంపెనీ స్వంత అభీష్టానుసారం విధించడానికి తగినదిగా భావించే మరిన్ని నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది.

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత(లు) వేలానికి ముందే తన వ్యక్తిగత రుణ ఖాతాలో రుణ ఒప్పందం ప్రకారం కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని పూర్తిగా చెల్లిస్తే, ఆ రుణాన్ని పొందే తాకట్టు పెట్టిన ఆభరణాలను తదుపరి నోటీసు లేకుండానే వేలం నుండి ఉపసంహరించుకోవచ్చు. ముందస్తు నోటీసు లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలం ప్రక్రియను వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్‌లు లేదా ఆఫర్‌లను తిరస్కరించడం కంపెనీ యొక్క దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి యొక్క పూర్తి విచక్షణాధికారం అని దయచేసి గమనించండి.

స్థలం: తెలంగాణ
తేదీ: 08-08-2025

అధీకృత అధికారి
(HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్)

# మాట ఇచ్చిండు..

## వెంటనే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ, ఆగస్టు 7 (ప్రజాదర్బార్)**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పలుమార్లు సమస్యలను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.రెడ్డి కాలనీలోని కోదండ రామాలయం దగ్గర ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేపించాలంటూ గత పాలకులకు తెలిపినప్పటికీ, అటువైపు వచ్చిన అధికారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుండటం తో స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి చొరవతో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి దగ్గరికి వెళ్లి సమస్యను తెలుపగా నేను కొత్త ట్రాన్స్ఫార్మర్ని ఫీడ్ చేపిస్తాను అని మాట ఇచ్చాడు. అన్నట్టుగా గురువారం కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఆలయ కమిటీకి ఇచ్చిన మాట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన ఫిట్ చేపించారు. మాట ఇచ్చాడంటే ఎమ్మెల్యే ఆ పని అయ్యేంతవరకు వదిలిపెట్టడని, సమస్య ఏదైనా తనకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తాడని రుజువైంది. వార్డు ప్రజల సౌకర్యార్థం మన ఎమ్మెల్యే ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెంటనే తీరుస్తున్నటువంటి బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు ప్రజలు, ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ రవీందర్ రెడ్డి లైన్మెన్ చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటరెడ్డి ఓరుగంటి శివ వాస శంకర్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు 50% కింద సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్**



**మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 07:-**

వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం ) కింద రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించేందుకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురువారం మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం 50% శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు వచ్చాయన్నారు. మండలానికి 26 పవర్ స్ప్రేయర్ (పెట్రోల్ పంపు )11 ట్రాక్టర్ రోటవేటర్ మొదటి విడతగా మండలానికి కేటాంచడం జరిగింది. సబ్సిడీ వివరాలు సన్న, చిన్న కారు ఎస్టి, ఎస్సీ, జనరల్ మహిళా, రైతులకు 50% సబ్సిడీ ఇతర పెద్ద రైతులకు 40%సబ్సిడీ వర్తించును కావలసినవారు మీ వ్యవసాయా విస్తీరణ అధికారి (ఏ ఈ ఓ) వద్ద అప్లికేషన్ చేసుకోగలరు. రైతు డాకుమెంట్స్ అప్లికేషన్ ఫార్మ్, ఫొటోస్-పాసుపోర్టు సైజు పట్టా పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంకు అకౌంట్ జిరాక్స్,రోటోవేటర్ కి ట్రాక్టర్ రేషన్ కార్డు జిరాక్స్ తో పనిచేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చేనేత కళాకారులకు సన్మానం



**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**

లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక వీవర్స్ కాలనీ నందు చేనేత కళాకారులకు సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ ఏనుగు నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు హస్తకలలు జీవన సౌందర్యానికి ప్రతీకలని వీటిని ప్రోత్సహించి కళాకారులకు చేయూతనివ్వాలని అన్నారు.ఇట్టి కార్యక్రమము లో సన్మానం పొందిన మాచర్ల యాదగిరి,కాల్వ భూపతి, ఆడెపు సునీత లకు పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ బొంతపల్లి నాగరాజు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దాసరి సుమన్ స్థానికులు బొల్లం రాజు,భీమనాదం హరీష్,బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి ఆగస్టు 7 (ప్రజా దర్బార్)**

ఊర్కొండ మండలంలోని రాం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అల్లం దశరథ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, రాజు, హనుమంత్ రెడ్డి, ఆంజనేయులు, బంగారు, పవన్ తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో సాండ్ బజార్ ప్రారంభం





**మిర్యాలగూడ, ఆగస్టు 7 (ప్రజాదర్బార్)**

అందుబాటు ధరలో కావాల్సినంత ఇసుక..మిర్యాలగూడ లో సాండ్ బజార్ ప్రారంభం.ఇసుక అక్రమ దందాని అరికట్టి, అందుబాటు ధరలో కావలసినంత ఇసుక అందుబాటులో ఉంచేందుకే సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ అన్నారు. ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో ని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్ను మైనింగ్ శాఖ ఎండి, వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ లిఇలా త్రిపాటి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్ మరియు సబ్ కలెక్టర్ లినారాయణ్ అమిత్ తో కలిసి ప్రారంభించారు. చింతపల్లి ఎక్స్ రోడ్ లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబాటులో కావలసినంత ఇసుక లభ్యమయ్యేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్ట మొదటి సారి మిర్యాలగూడలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక అక్రమ దందా అరికట్టడంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.టన్నుకు 1250 రూపాయల చొప్పున కావలసినంత ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుక తో పాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాల తో మాట్లాడి బస్తాకు 50 రూపాయల చొప్పున తగ్గింపు ధరలో అందించనున్నట్లు తెలిపారు.ఇటికలు కూడా మార్కెట్ రేట్ కంటే ఒక రూపాయి తక్కువ కు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి జాకోబ్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీల పండుగ సందడి



**కొత్తగూడెం ఆగస్టు 7 /ప్రజా దర్బార్:**

అన్న చెల్లెళ్ళ అనుబంధానికి నిలువుటద్దంలా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగ జిల్లాలో కోలాహలంగా ప్రారంభమైంది. రాఖీ పండుగ సమీపిస్తున్న కొద్దీ, కొత్తగూడెం పట్టణంలోని రాఖీ దుకాణాలు సరికొత్త కళను సంతరించుకున్నాయి. ఈసారి మార్కెట్లో సాధారణ రాఖీలే కాకుండా, వింత వింత ఆకారాలు, అద్భుతమైన డిజైన్లతో కూడిన రాఖీలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పువ్వులు, జంతువుల ఆకారాల్లోని రాఖీలు, పిల్లల కోసం కార్టూన్ పాత్రలతో కూడిన రాఖీలు, జరీ, పట్టు దారాలతో తయారు చేసిన రాజస్థానీ రాఖీలు,పౌరాణిక దేవతల రూపాలతో రూపొందించిన రాఖీలు,గోల్డ్, సిల్వర్ రాఖీలతోపాటు, పర్యావరణానికి మేలు చేసే సహజ వస్తువులతో తయారుచేసిన రాఖీలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విభిన్నమైన రాఖీలను చూసేందుకు ప్రజలు దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. తమ అన్నదమ్ముల కోసం మంచి రాఖీని ఎంచుకోవడానికి మహిళలు ఆసక్తి చూపిస్తున్నారు. దుకాణదారులు కూడా ఈ పండుగను దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల ధరల్లో, రంగుల్లో రాఖీలను అందుబాటులో ఉంచారు. అసలు రాఖీ పండుగను ఎందుకు జరుపుకుంటారు? రాఖీ పండుగ వెనుక అనేక చారిత్రక, పౌరాణిక కథలు ఉన్నాయి. ఈ పండుగ కేవలం ఒక దారం కట్టడం మాత్రమే కాదు, అది ఒక పవిత్రమైన బంధాన్ని, ప్రేమను, రక్షణను తెలియజేస్తుంది. కృష్ణుడు, ద్రౌపది: మహాభారతంలో శిశుపాలుడిని చంపేటప్పుడు కృష్ణుడి వేలికి గాయమైనప్పుడు, ద్రౌపది తన చీర కొంగు చింపి ఆ గాయానికి కట్టింది. ద్రౌపది చేసిన ఆ సాయానికి కృష్ణుడు ఆమెకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటానని మాట ఇచ్చాడు. ఆ సంఘటన రాఖీ పండుగకు నాంది పలికిందని చాలామంది నమ్ముతారు. చరిత్రలో అలెగ్జాండర్ భార్య, పోరస్కు రాఖీ కట్టి తన భర్తను రక్షించమని కోరింది. రాఖీ బంధాన్ని గౌరవించిన పోరస్, యుద్ధంలో అలెగ్జాండర్ను చంపకుండా రక్షించాడు.ఈ కథలన్నీ రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి అతడి క్షేమాన్ని, శ్రేయస్సును కోరుకుంటుంది. సోదరుడు తన సోదరిని జీవితాంతం రక్షిస్తానని ప్రమాణం చేస్తాడు. ఇది కేవలం రక్తం పంచుకుని పుట్టిన అన్నదమ్ములకే పరిమితం కాదు, ప్రేమ, ఆప్యాయత ఉన్న ఏ ఇద్దరి మధ్య అయినా ఈ బంధం ఉంటుంది. ఈ రాకి పండుగ పరమార్ధం.



# కల్వర్టుపై భారీగా వరద నీరు..?



### సీతారాంపురం పంచాయతీ అనంతారం తండా రాకపోకలకు అంతరాయం

### విద్యార్థులను ట్రక్టర్ ద్వారా తరలింపు

### విధ్యర్థుల కష్టాలు తీరేది ఎన్నడు

**వైరా/కారేపల్లి, ప్రజాదర్బర్ ఆగస్టు 7**

మండలంలో గురువారం తెల్లవారుజామున ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. దింతో వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. దింతో సింగరేణి మండలం సీతారాంపురం పంచాయితీ లోని అనంతరం తండా శివారులోని కల్వర్టుపై వరద నీరు ప్రవహిస్తుండడంతో గ్రామస్తులకు,స్కూల్ విద్యార్థులకు రాకపోకలు నిలిచాయి. స్కూల్ పిల్లలను ట్రాక్టర్ ద్వారా తరలించారు. భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మూడునాళ్ళ ముచ్చటే ఈ రోడ్డు

### నామమాత్రంగా బిటి రోడ్డు నిర్మాణం

### మూడు నెలలకే దెబ్బతిన్న కారేపల్లి- పేరేపల్లి బిటి రోడ్డు

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

**వైరా/కారేపల్లి ప్రజాదర్బర్ ఆగస్టు 7**



బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోవడంతో మూడు నెలలకే అధ్వానంగా తయారైంది. సింగరేణి మండలంలోని కారేపల్లి నుండి పేరేపల్లి వరకు 4కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించారు. ఈ మేరకు రోడ్డు భవనాల శాఖ పర్యవేక్షణలో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గత ఏడాది చివరిలో పనులు ప్రారంభించారు.నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపట్టి మూడు నెలల కిందట పూర్తి చేశారు. కానీ పూర్తి చేసిన రోడ్డు తులిస్య తండా నుండి కారేపల్లి మధ్యలో అక్కడ అక్కడ బీటీ రోడ్డు పగిలిపోయింది. అధికారుల పర్యవేక్షణలేకనే ఈ రోడ్డు అధ్వానంగా నిర్మించారని గ్రామస్తులు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యుడిగా వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 07 (ప్రజా దర్బార్) :**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(జిఎస్ టిఎటి) జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించింది. ఈ నియామకం, జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ను దేశ వ్యాప్తంగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పంలో ఒక భాగం. మొత్తం 53 మంది జ్యుడీషియల్ సభ్యులకు ఈ నియామకాలలో ఆమోదం లభించింది. ఇది జీఎస్టీ విధానంలో వివాదాల పరిష్కారానికి ఒక ముఖ్యమైన ముందడుగు. వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. పన్నుల చట్టాలలో ఆయనకు మంచి ప్రావీణ్యం ఉంది. ఇదే అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేక అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్గా నియమితులై, జూన్ 1994 వరకు ఆ పదవిలో కొనసాగారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గంగాధర ఎస్సై వంశీకృష్ణ




**కరీంనగర్, ప్రజాదర్భార్ ఆగస్టు 7**

కరీంనగర్ జిల్లా గంగాధర 'సైబర్ జాగ్రూక్త దివస్'లో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ కళాశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ బుధవారం రోజున సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక



**మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 7 :-**

గౌడ యువజన విభాగం మరిపెడ మండల కమిటీని ఎన్నిక జిల్లా గౌడ బాధ్యులు లింగాల.మహేష్ గౌడ్,గంధసిరి.కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిళ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బండి.దీపక్ గౌడ్ పాల్గొని మండల కమిటీని ప్రకటించారు. మరిపెడ మండల కమిటీ అధ్యక్షులుగా గుండగాని. రంగనాథ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గండి.భార్గవ్ గౌడ్ ఉపాధ్యక్షులుగా సోమగాని. సాయి కుమార్ గౌడ్ కార్యదర్శిగా తండ.సతీష్ గౌడ్ సహాయ కార్యదర్శిగా గాదెగాని. నరేష్ గౌడ్ కోశాధికారి గా రాంపల్లి.రంజీత్ గౌడ్ కార్యదర్శులు గా గంధసిరి.వేణు గౌడ్ ,సందీప్ గౌడ్,అశోక్ గౌడ్,అవినాష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మరిపెడ పట్టణ కమిటీఅధ్యక్షులు గా గుండగాని.నరేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గా వినోద్ గౌడ్ ఉపాధ్యక్షులు గా మహేష్ గౌడ్ కార్యదర్శి గా రాజశేఖర్ గౌడ్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ నాయకులు బోడపట్ల.సతీష్ గౌడ్ రాంపల్లి.కపిల్,బోడపట్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 07 (ప్రజా దర్బార్) :**

సాఫ్ట్వేర్ అభివృద్ధిలో ప్రపంచ అగ్రగామి ఐన హైదరాబాద్కు చెందిన టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ గత నెల 31 జరిగిన బోర్డు సమావేశ ఆర్థిక వృద్ధి రేటు ఫలితాలను ప్రకటించింది. టైటాన్ ఇంటెక్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జమీర్ అహమ్మద్ కొట్టాల మాట్లాడుతూ 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో టైటాన్ ఇంటెక్ 42.6 శాతం పిఎటి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. రూ.4.5 కోట్ల పరిశోధన, అభివృద్ధి మూల ధనీకరణను ప్రకటించినట్లు తెలిపారు. కంపెనీ నికర అమ్మకాలు రూ.4.97 కోట్లుగా నమోదయ్యాయని, ఇది ఆర్థిక సం. 26 ఆర్థిక సం. మొదటి త్రైమాసికంలో రూ.4.82 కోట్లుగా ఉందని తెలిపారు.

# సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలి

**- సరస్వతి కాల్వకు నీటి విడుదల**

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, ఆగస్టు 7 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**

సరస్వతి కాలువ ఆయకట్టు రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని బిజెఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ సరస్వతి కాలువ ద్వారా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగువకు నీటిని విడుదల చేశారు. 800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. సరస్వతి కెనాల్ పరివాహక ప్రాంత రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, చిన్నయ్య, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అడ్వాల రమేష్, రాజేశ్వర్, ముత్యం రెడ్డి, రమేష్ రెడ్డి, నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాగర్, అశోక్, జీవన్ రెడ్డి, నవీన్, నరేష్, సాయన్న, సంతోష్, గంగారెడ్డి, గంగయ్య, నాగయ్య, ఉదయ్, సాయినాథ్, నర్సయ్య, గణేష్, నాగరాజ్, భూమేష్, ప్రశాంత్, సట్వాజి, ఇరిగేషన్ ఈఈ అనిల్, డిఈ నరేష్, ఏఈ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
FRIDAY, 08 AUGUST 2025

# గణితం, సైన్స్ పై భయాన్ని పోగొట్టిన గీతం విద్యార్థులు

- కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యాస కార్యక్రమాల ఏర్పాటు






**పటాన్ చెరు, ఆగస్టు 7, (ప్రజాదర్బార్):**

లెక్కలు, సైన్స్ అంటే పిల్లల్లో సహజంగా ఉండే భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచేలా గీతం విద్యార్థులు కృషి చేశారు. సంగారెడ్డి జిల్లా, కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం గురువారం అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి. నరసింహ స్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి మార్గదర్శనం, పర్యవేక్షణలో జొన్నాడ విశాల్ భరద్వాజ్, ఆయన బృంద సభ్యులు జంగం విశాల్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్రాతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు గణితం, సైన్స్ ను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ఆనందించదగినదిగా చేయడంపై ఈ బృందం దృష్టి సారించింది. విద్యార్థుల దృక్పథాలు, భయాలను అర్థం చేసుకోవడానికి వారితో ముఖాముఖి నిర్వహించి, రోజువారీ జీవితంలో లెక్కలు, సైన్స్ యొక్క ఔచిత్యాన్ని చాటేలా ప్రదర్శనలు, శీఘ్ర గణన పద్ధతులతో కూడిన అభ్యాసాలతో సహా అనేక కార్యకలాపాలను నిర్వహించారు. వీటిలో గుణకార సత్వర మార్గాలు, భాగాహార ఉపాయాలు, భాగహార నియమాలు, అలాగే చతురస్రాలు, వర్గమూలాలు, ఘనాలు, ఘన మూలాలను గణించడానికి చిట్కాలను చెప్పి, విద్యార్థులతో ఆచరింపజేశారు. ఇవేగాక, క్విజ్ పోటీతో పాటు ఉల్లాసమైన ప్రశ్నోత్తరాల రౌండ్ నిర్వహించి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేలా చేశారు. సాధ్యమైన చోటల్లా ఆచరణాత్మక ప్రదర్శనలను చేర్చి, విద్యార్థులకు దృశ్యమానంగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థుల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించడమే గాక, విద్యార్థులకు ప్రేరణాత్మక అనుభవంగా నిరూపితమైంది. గణితం, విజ్ఞాన శాస్త్రాన్ని విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోవడానికి, వారి మనస్సులలో భయాన్ని పోగొట్టి, వాటిపై మక్కువను పెంచడానికి ఈ కార్యక్రమం దోహదపడింది అనడంలో అతిశయోక్తి లేదు.

## అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావుకు నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాదర్బార్) :**

మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా మురళి, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల, పాలకీడు మండల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం



**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మరియు పాలకీడు మండల ఉపాధ్యాయులకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ పున్న నాగిని మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా రెండు మండలాల లోని 54 పాఠశాలలు, 85 69 మంది పాఠశాల పిల్లలు, 38 అంగన్వాడీలలోని 1135 మంది పిల్లలు అందరికీ మధ్యాహ్న బోజన అనంతరం2 నుండి 19 సం.ల పిల్లకు 400 మిల్లీ గ్రాముల (Mg) 1 మాత్ర ఈ మాత్రలు వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమమును ఉమ్మడి మండలంలోని ఉపాధ్యాయులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సల్వాది, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, సూపర్ వైజర్ ధనమ్మ, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం..!

ఉన్నత లక్ష్యంతో చదవాలి

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

సామాజిక అంశాలపై అవగాహన కల్పించుకోవాలి

హుస్నాబాద్ ఏసిపి, సాధారణ సదానందం




**హుస్నాబాద్ ఆగస్టు 7 (ప్రజాదర్బార్)**

చదువుకునే వయసులో విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని చదువులో ఏకాగ్రత చాలా ముఖ్యమని అసాంఘిక కార్యకలాల జోలికి వెళ్లకుండా చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని హుస్నాబాద్ ఏసిపి సాధారణ సదానందం అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్, హుస్నాబాద్, విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఏసిపి అవగాహన కల్పించారు అనంతరం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని అన్నారు. బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి ఇవ్ టీజింగ్ ,గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి,సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి సైబర్ క్రైమ్స్,సైబర్ సెక్యూరిటీ మైనర్ డ్రైవింగ్ ,డయల్ 100 ప్రాముఖ్యత సమాజ రుక్మతల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథం, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు అమృతం లాంటివి

బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి

తల్లి బిడ్డల సంక్షేమానికి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**ప్రజాదర్బార్, కరీంనగర్:**

తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో కళాభారతిలో తల్లిపాల ప్రయోజనాలపై ఏర్పాటుచేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. సాధారణ ప్రసవం అయినా, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం వృథా చేయకూడదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యకతను ప్రతి మహిళకూ వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామని అన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం, నీరు ఇవ్వరాదని అన్నారు. ఆరవ నెల నుండి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బిడ్డకు కనీసం ఏడాది పాటు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వకపోతే బిడ్డలో ఎదుగుదల తక్కువగా ఉండి పోషకాహార లోపం ఏర్పడుతుందని, తద్వారా అనారోగ్యం పాలవుతారని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆధ్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, నృత్య రూపకం ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారం ఎప్పుడో?



**కొత్తగూడెం ఆగస్టు 7 ప్రజా దర్బార్ :**

కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీదుగా ప్రయాణించే ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా బ్రిడ్జిపై రోడ్డు గుంతలమయంగా మారి, ప్రమాదాలకు నిలయంగా తయారైంది. వర్షం వస్తే చాలు, ఈ గుంతల్లో నీరు నిలిచి, చిన్నపాటి చెరువును తలపిస్తోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు ఈ సమస్యను అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతోంది. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడా ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే, అధికారులు మాత్రం ఏదో మొక్కుబడిగా, తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడినప్పుడు గుంతలు పూడ్చడానికి వేసిన మట్టి, కంకర కొట్టుకుపోయి పరిస్థితి మళ్లీ మొదటికి వస్తోంది. “ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి. బ్రిడ్జిపై వెళ్లాలంటే భయంగా ఉంటుంది. ఎక్కడ గుంత ఉందో తెలియక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.” - ఒక స్థానికుడు. “అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు చెప్పినా కూడా తాత్కాలిక పనులతో సరిపెడుతున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం దొరికేదెప్పుడు?” ఈ సమస్యపై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి, శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జి రోడ్డును మరమ్మత్తు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక పనులతో కాలం గడపడం కాకుండా, పటిష్టమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కొత్తగూడెం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

- ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : పరంగి రాము

- ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ



**మిర్యాలగూడ, ఆగస్టు 7 (ప్రజాదర్బార్)**

ఈరోజు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం లోని కొత్తగూడెం గ్రామంలో గ్రామ ప్రజలందరూ ముత్యాలమ్మ పండగ సందర్భంగా శ్రావణమాసంలో జరుపుకునే వనభోజనాల కార్యక్రమమును చిన్న పెద్ద పిల్ల పాపలతో సకుటుంబ సమేతంగా బయలుదేరి గ్రామంలోని కులదైవాలకు గ్రామ దేవతలకు బోనాలు ఎత్తుకొని వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి. పరంగి రాము మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంవత్సరం నాటికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ముత్యాలమ్మ తల్లి నూతన గుడి నిర్మాణం చేపట్టేటందుకు గ్రామ ప్రజలు అందరూ కలిసి ముందుకు సాగాలని ఘనంగా వేడుకలు నిర్వహించుకోవాలని మనస్పూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు అందరూ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై ద్వంద వైఖరి విడనాడాలి

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు హైదర్




**నిర్మల్, ఆగస్టు 7 (ప్రజాదర్బార్, ప్రతినిధి)**

బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ఆరోపించారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్, బీజేపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. కేవలం ఎన్నికల లబ్ధి కోసమే ఈ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని ఆయన ఆరోపించారు.ఆమ్ ఆద్మీ పార్టీ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని అంత తేలికగా వదిలిపెట్టబోదని, ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు ఈ అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తారని ఆయన తెలియజేశారు.

## నూలి పురుగుల నివారణకు కృషి చేయాలి వైద్యులు ఇమ్రాన్

పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత





**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.**

నూలి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెడికల్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్ అన్నారు. నులి పురుగులను నిర్మూలించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10 జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగ హన్మజిపెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పట్టణ, గ్రామీణ బాన్సువాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ ప్రైమరీ, ఉన్నత, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్య, రెవెన్యూ ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్ మాట్లాడుతూ కడుపులో నూలి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వారి శారీరక, మానసిక ఎదుగుదలపై నులిపురుగుల తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి అన్నారు. ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు ఉన్నవారు తప్పక అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి. మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల ఉండదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలన్నారు. పిల్లల్లో నులిపురుగుల వ్యాప్తిని నిరోధించడానికి తల్లిదండ్రులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని మాత్రలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆనంద్, సూపర్వైజర్ పాపమ్మ, ఫార్మసిస్ట్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం

పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నేతలు



**ప్రజాదర్బార్, కరీంనగర్:**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గ ఈఆర్వో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ పార్టీ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష సమావేశం జరిగింది . ఎన్నికల అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మడుపు మోహన్ ,బిజెపి నుండి గుగ్గిలపు రమేష్, నాంపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నుండి సత్తినేని శ్రీనివాస్, టిడిపి నుండి కళ్యాడపు ఆగయ్య, సిపిఎం నుండి వాసుదేవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## జేఎన్టీయూహెచ్‌లో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
తెలంగాణ ఉద్యమానికి మేధోబలం అందించిన మహానేత, విద్యావేత్త ప్రొఫెసర్ కొంపల్లి జయశంకర్ 91వ జన్మదినం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా నివాళులు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం జీవితాంతం పోరాడిన మహానేత. ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయానికి చెందిన విభాగాధిపతులు, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా జయశంకర్ గారి తెలంగాణ పట్ల అంకితభావం, విద్యా రంగంలో విశిష్ట సేవలు, ఉద్యమ భావనలపై స్పీకర్లు మాట్లాడారు. ఆయన కలలుగన్న అభివృద్ధి చెందుతున్న తెలంగాణను రూపకల్పన చేయడమే నిజమైన నివాళి అని వారు కొనియాడారు.

## అమృతనగర్ తండావాసులకి దుప్పట్లు, పండ్ల పంపిణీ చేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బాలానగర్ జింకల వాడకు చెందిన అమృత నగర్ తండా వాసులు నిరాశ్రయులై వారి కుటుంబాలతో సహా వచ్చి కెపీహెచ్బీ 4వ ఫేజ్ కమిటీ హాల్ లో తలదాచుకున్నారు వారికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ దుప్పట్లు , పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కూకట్‌పల్లి నియోజకవర్గంలో వర్షం వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయము లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే వారికి తగు పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్ ,115 డివిజన్ ప్రెసిడెంట్ సలాది శంకర్, అంజి, పోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్ , పులగం సుబ్బు, కృష్ణ , బాలు , జోతిబోస్ బిజెపి నాయకులు కుమార్ , హుస్సేన్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఢిల్లీ ధర్నాలో దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
ఢిల్లీ గడ్డపై జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, భువనగిరి ఎం.పి చామల కిరణ్ కుమార్, మినిస్టర్లు పొన్నం ప్రభాకర్ గౌడ్, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షులు.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ భాస్కర్, చైర్మన్ సాయి, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## జ్ఞానప్రదాయని సన్నిధిలో సబ్ నూతన కలెక్టర్ ప్రత్యేక పూజలు



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 07(ప్రజా దర్బార్):**
నిర్మల్ జిల్లా బాసరలో వెలసిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బైంసా డిప్యూటీ కలెక్టర్ సంకేత్ కుమార్.. అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అమ్మవారి నెలకొన్న జిల్లాలో విధులు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆనందంగా ఉందని సంకేత్ కుమార్ తెలిపారు. ప్రత్యేక పూజలు అనంతరం శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ అర్చకులు వేద పండితులు.

## మాన్ సింగ్ తండ పాఠశాలలో రక్ష బందన్ వేడుకలు

**ప్రజాదర్బార్ న్యూస్/నర్మెట్ట:**
మండలంలోని మాన్ సింగ్ తండ ప్రాథమిక పాఠశాల లో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని స్వీట్స్ పంచుకున్నారు.ఎంతో ఆత్మీయత తో అందరూ కలిసి రాఖీ పండుగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పగిడి పల్లి దామోదర్,రావుల రామ్మోహన్ రెడ్డి,అంగన్ వాడీ టీచర్ లక్ష్మీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**

**జిల్లాలో డెంగ్యూ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి**

**ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి**

**ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 7, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ పై ఎం.పి. ఓ., పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం. లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఫీవర్ కేసులకు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి అరికట్టాలని అన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ప్రత్యేకంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి బాధ్యతతో గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, నీటి నిల్వ ఉండకుండా చర్యలు, అధికంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యల చేపట్టాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ఏరియాలను గుర్తించి అక్కడ డ్రై డే పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో వారానికి రెండు సార్లు మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం జరగాలని అన్నారు. ఆశా, ఏ.ఎన్.ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి నీటి నిల్వ వల్ల కలిగే నష్టాలు, దోమల తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పీ.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగి కు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించడం పరిసర ప్రాంతాల పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు. డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలా ఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, దయచేసి అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విడుదల నిర్వహించాలని అన్నారు.

సిరిసిల్ల , వేములవాడ ఆసుపత్రులకు అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20% బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆస్తిపన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పని చేయాలని ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రజిత, సిరిసిల్ల, వేములవాడ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్టీన్, ఎం.పి.ఓ. లు, పంచాయతీ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం. లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 07, ప్రజాదర్బార్ ప్రతినిధి:**
జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం సిరిసిల్ల పట్టణంలో

**సిరిసిల్లలోని నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి**

**పాల్గొన్న నేత కార్మికులు, ఆసాములు, యజమానులు, చేనేత జౌళి శాఖ అధికారులు**

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నేతన్న విగ్రహానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి, ప్రముఖులు పూలమాలలు వేశారు. జై నేతన్న.. జై నేతన్న అనే నినాదాలు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఆర్డర్లు, యార్న్ బ్యాంకు, స్కూల్ యూనిఫాం, విద్యుత్ సబ్సిడీ అంశాలను పలువురు ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు, నేత కార్మికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి వస్త్రాలను అందించింది

**చేనేతలే చేనేత వృత్తిని రక్షించింది కాంగ్రెస్ పార్టీ**

**ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడఐలయ్య గౌడ్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఆగస్టు, 7,**
చింతల్ డివిజన్ పరిధి పట్వారి ఎంక్లేవ్ లోజాతీయ చేనేత ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పద్మశాలి సంఘం నాయకులు నేతిగోపాల్ నేత ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాబుజీ కీ పూలమాలవేసి ఘనంగా చేనేత జాతీయ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయఅధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్. మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు వస్త్రాలను అందించిన చేనేత కార్మికులను మరువలేమని అన్నారు నాడుబ్రిటిష్ రానికి అగ్గిపెట్టెలో చీర ఇస్తే నేడు భారతదేశ ప్రధాని మోడీ కి సింధూరు శాలువలు అందించిన చరిత్ర చేనేత కార్మికులది అని గుర్తు చేశారు భారతదేశంలో చేనేత వృత్తి రక్షణ కోసం చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేయించడంలో మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ ని మన జాతి మరువ వద్దని అన్నారు కళ్ళు గీత వృత్తి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మ బిక్షం, భారతదేశంలో గీత నేత సహకార సంఘాలు ఏర్పాటుచేసి వృత్తిని రక్షించారని అన్నారు భారతదేశంలో చేనేత వృత్తి రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ సేవలు మరువలేవని అన్నారు దేశంలో వెనుకబడిన కులాలు ఏకం కావలసిన అవసరం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆర్డినెన్స్ తెచ్చి కేంద్రానికి పంపిందని బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని పిలుపునిచ్చారు అమలు చేసే వరకు బీసీలు ఐక్యంగా పోరాడాలని కోరారు ఈ కార్యక్రమంలో.అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి జే వై బాలరాజు. రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్దన్ నేత.తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గర్గుల్ గ్రామ మండలంలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్

**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 07**
ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్‌లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఆగస్టు,7**
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి బీరప్ప నగర్ టెంపుల్ రోడ్, జగద్గిరి నగర్ రోడ్ నెం.1 కాలనీలలో సుమారు 25.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మిరప నర్సరీల తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఆగస్టు 7.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ మరియు చల్లగరిగే గ్రామ శివారులలో అనుమతి పొందిన మిరప నర్సరీలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరం 10 మిరప నర్సరీలకు లైసెన్సులు రెన్యూవల్ చేసినట్లు తెలిపారు. లైసెన్సుదారులు నర్సరీ చట్టం ప్రకారం విధిగా నిబంధనలు పాటించాలని, నర్సరీ నిర్వహణలో రిజిస్టర్లు తప్పనిసరిగా నిత్యము అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా నర్సరీలో సస్యరక్షణ చర్యలు, నారు వయసు, అమ్మకాలు మొదలైన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, మిరప నారును కేవలం 35 నుంచి 40 రోజుల వరకే పెంచాలనీ, అనంతరం వాటి ఉత్పత్తి వివరాలు నమోదు చేయాలనీ ఆయన సూచించారు. నర్సరీ చట్టం ఉల్లంఘిస్తే నర్సరీలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సుతో కూడిన నర్సరీలపై పర్యవేక్షణ మరింతగా బలపరచనుందని తెలిపారు.

## బైంసా నూతన సభ కలెక్టరుగా అజ్మీర సంకేత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**బాసరలో వెలసిన జ్ఞానప్రదాయని దర్శనానంతరం బాధ్యతలు స్వీకారం**

**బాధ్యతలు అప్పజెప్పిన ఆర్డీవో కోమల్ రెడ్డి**

**స్వాగతం పలికిన రెవెన్యూ సిబ్బంది**






**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్ట్ 07(ప్రజా దర్బార్):**
నిర్మల్ జిల్లా బైంసా డివిజన్ కేంద్రంలో నూతనంగా సబ్ కలెక్టర్ గా అజ్మీరా సంకేత్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఉదయం హైదరాబాదు నుండి నేరుగా బాసర జ్ఞానప్రదాయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బాసర నుండి బైంసాలోని ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు ఆర్డీవో కోమల్ రెడ్డి, బైంసాతహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో, తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది సబ్ కలెక్టర్కు పుష్పగుచ్చలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో కోమల్ రెడ్డి నుండి సబ్ కలెక్టర్గా బాధితులను స్వీకరించారు. సబ్ కలెక్టర్కు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేదలకు అండగా తలసాని అనిల్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 7 (ప్రజా దర్బార్)**
ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అల్లం దశరథ అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసు యాదవ్ గారితో విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమంలో గోవింద్ శ్రీనివాస్ యాదవ్, శివానంద యాదవ్, యాదగిరి, శీను, హరీష్, అనంత రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో
# చదువుకుంటే జీవితంలో స్థిరపడతారు
**ఎంపీడీవో వీరేశం**




**ప్రజాదర్బార్, భీమదేవరపల్లి, ఆగస్టు 7**

విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకుంటేనే జీవితంలో స్థిరపడతారని భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం అన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వీరేశం హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, పాఠశాల ప్రిన్సిపాల్ ముజీబుర్రహ్మాన్, మాడుగుల రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదలపై
# అప్రమత్తత తప్పనిసరి



**కోదాడ,ఆగష్టు07(ప్రజాదర్బార్):**

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ శివారులోని అంజన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ టయప్ కంపెనీ బ్రాండ్స్ డాడీ రూపొందించిన ఆటో ఫెయిర్ ఎస్టింగ్ మిషన్ ప్రతి గృహంలో అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్, గ్యాస్, ఇతర అగ్ని ప్రమాదాలను ఈ యంత్రం నియంత్రిస్తుందని పేర్కొన్నారు. యంత్రం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం డెమోలో పాల్గొని విజయవంతంగా ప్రయోగం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సేల్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, కంపెనీ ప్రతినిధులు శైలేష్, దీపిక, అంజన్ గౌడ్, రాజశేఖర్, శ్యామ్ తదితరాలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు మేలు

**మునుగోడు ఆగస్టు 07 (ప్రజాదర్బార్)**

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మునుగోడు మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మిర్యాల నాగలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మొదట తల్లి నుంచి వచ్చే పాలు బిడ్డకు అమృతం లాంటివని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. బాలింతలకు, గర్భిణులకు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏ మల్లమ్మ, ఆశా కార్యకర్త, బాలింతలు, గర్భిణులు, పిల్లలతల్లులు పాల్గొన్నారు.

## ఇర్విన్ విద్యార్థులను
# అభినందించిన డిఈఓ సుసింధర్ రావు

**మాడ్గుల ఆగష్టు7(ప్రజాదర్బార్)**




ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన పదిమంది విద్యార్థుల కు మరియు ఎన్ఎన్ఎంఎస్ కు ఎంపికైన 20 మంది పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఇర్విన్ ఉన్నత పాఠశాలలోజరగగా డీఈఓ సుసింధర్రావు మరియు తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేష్ పాల్గొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇర్విన్ పాఠశాలను కూడా మాడుగుల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నాయని పాఠశాలను కేజీ నుంచి ఇంటర్ వరకు ఉన్నతీకరించడానికి విద్యా కమిషన్ కు నివేదిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, వివిధ పాఠశాలల జిహెచ్ఎంలు పర్వతాలు, సుదర్శన్, రవీందర్, లక్ష్మణమూర్తి మరియు యూత్ ఫర్ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కిరాణా షాపుకు వెళ్తున్న
# వృద్ధుడికి బైక్ ఢీ

గీసుగొండ, ఆగస్టు 07(ప్రజాధర్బార్):

ధర్మారంలో విషాద ఘటన చోటు చేసుకుంది. కిరాణా షాపుకు వెళ్తున్న వృద్ధుడిని వేగంగా వచ్చిన బైక్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన చెరుకు మోష (నారాయణ) బుధవారం సాయంత్రం కిరాణా షాపుకు వెళ్తుండగా, ధర్మారం గేటు వద్ద వరంగల్ నుంచి నర్సంపేట వైపునకు వెళ్తున్న ఒక గ్లామర్ బైక్ వెనుక నుంచి వచ్చి ఆయనను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెరుకు మోషకు బలమైన రక్త గాయాలయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉందని ఆయన కుమారుడు చెరుకు కర్ణాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# యూటర్న్‌లు... ప్రమాదాలకు నిలయాలు

**కనిపించని ప్రమాద సూచీలు**

**పాదాచారులు రోడ్డు దాటాలంటే భయం**




**కోదాడ,ఆగష్టు07(ప్రజాదర్బార్):**

రోడ్డుకు ఇరువైపులా, డివైడర్ల మధ్య మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దారు. అలాంటి విశాలమైన రహదారులపై ప్రమాదాలను నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను మాత్రం మరిచారు. ఎత్తుగా, ఏపుగా పెరిగిన చెట్లు, టర్నింగ్ ల వద్ద విగ్రహాల ఏర్పాటు ప్రమాదాలకు కారణం అవుతుంటే ఆర్ అండ్ బి అధికారులు అక్కడ యూటర్న్ ఉందని వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా వెళ్లాలని బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం వాహనదారులకు ప్రాణసంకటంగా మారుతోంది. కోదాడ పట్టణము లో రహదారులపై ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన యూటర్న్‌లు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. పట్టణంలోని సూర్యాపేట,విజయవాడ, హుజూర్నగర్ వెళ్లే రహదారులలో డివైడర్ల మధ్యలో యూటర్న్ లు ఏర్పాటు చేశారు. రోడ్లు విశాలంగా ఉండటంతో కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు వేగంగా దూసుకెళుతున్నాయి. ఇక పాదాచారులు,వృద్ధులు,పిల్లలు రోడ్డును దాటాలంటే ప్రయాసలు పడాల్సిందే. కనీసం వారు నడవటానికి కనీసం జీబ్రా లైన్లను కూడా ఏర్పాటు చేయలేదు. రోడ్డును సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యమిచ్చిన అధికారులు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టలేదు. అనధికార యూటర్న్‌లు కొన్ని ప్రదేశాలలో ప్రమాదాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం క్రాస్ రోడ్,అనంతగిరి రోడ్డు వద్ద, బస్టాండ్ , బొడ్రాయి బజార్,రంగా థియేటర్ చౌరస్తా, సూర్యా ల్యాబ్ ఎదురుగా యూటర్న్‌ల వద్ద అనేక ప్రమాదాలు జరిగినాయి. ఉదయం ఆఫీసులు,పాఠశాలలు, కళాశాలలు,ఆసుపత్రులకు వచ్చే వారితో, సాయంత్రం వదిలిపెట్టే టైంలో స్కూల్ లు, కళాశాల ల బస్సులు, ద్విచక్ర వాహనాలు తో ట్రాఫిక్ అధికంగా ఉండి రోడ్డు దాటని పరిస్థితి ఉంటుంది. కానీ తగిన సూచికలు,వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే యూటర్న్‌ల వద్ద చెట్లు, విగ్రహాలు అడ్డంకులు ఉంటే, డ్రైవర్లకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవచ్చు. దీంతో వాహనదారులకు యూటర్న్ ఉందని, వేగాన్ని తగ్గించాలని తెలియదు. ఈ అవసరమైన మార్పులు చేయకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, యూటర్న్‌ల వద్ద సూచికలు, వేగ నియంత్రణ చర్యలు(స్పీడ్ బ్రేకర్స్) ఏర్పాటు చేయాలని పాలకులను, సంబంధిత అధికారులను పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్ & బి ఏ ఈ సత్యనారాయణ యూటర్న్ ల వద్ద స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నది నిజమే. ఈ విషయమై ఉన్నతాధికారులకు అనేకసార్లు ప్రతిపాదనలు పంపినాము.

## చట్ట ప్రకారం అన్ని నిబంధనలు
# ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్**




**పెద్దమండడి ఆగస్టు 07 ( ప్రజా దర్బార్)**

చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ పెద్దమండడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో ఇటువంటి మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

అనంతరం పెద్దమండడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూ భారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధి కారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. రికార్డు రూమ్ పరిశీలన మరియు సూచనలు అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి తదితరులు ఉన్నారు.



# పాలిసెట్‌కు నేడు స్పాట్ అడ్మిషన్లు..!

**ఆసక్తి కలిగిన అభ్యర్థులు**

**ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలి**

**స్పాట్ అడ్మిషన్ పొందిన వారికి ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు వర్తించవు**

**రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎ.గోవర్ధన్**




**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజాదర్బార్) :**

పాలిసెట్ 2025 కౌన్సెలింగ్ ద్వారా భర్తీ కాకుండా మిగిలిపోయిన పాలిటెక్నిక్ డిప్లమా సీట్లకు ఈ నెల ఎనిమిదవ తేదీన స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు రాజగోపాలపేట లోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. పాలిసెట్ 2025 కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్ల అనంతరం కళాశాల స్థాయిలో నిర్వహించిన స్లైడింగ్ తరువాత రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఈసీఈ బ్రాంచిలో తొమ్మిది సీట్లు మిగిలాయని తెలిపారు. ఈ సీట్లకు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలిసెట్ ర్యాంక్ మెరిట్ కమ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తామని చెప్పారు. పాలిసెట్ రాసిన వారు స్పాట్ అడ్మిషన్ల సమయంలో అందుబాటులో లేనపుడు మాత్రమే ఎస్సెస్సీ మెరిట్ కమ్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లను కేటాయిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ఎస్సెస్సీ ఒరిజినల్ టీసీ, పాలిసెట్ 2025 ర్యాంక్ కార్డు ఎస్సెస్సీ మార్కుల మెమో, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రాలతో రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో జరిగే స్పాట్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ కు హాజరు కావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్స్ లో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వర్తించవని తెలిపారు. చేర్యాల, హుస్నాబాద్, సిరిసిల్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా ఆయా కళాశాలల్లో శుక్రవారం స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ ఆయా కళాశాలల ప్రధానాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని చెప్పారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తల్లిపాలు శిశువు
# ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో ఏర్పాటుచేసిన తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్**




**(ప్రజాదర్బార్/ మహబూబునగర్)**

తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్లో నవోదయ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్టమని అన్నారు. కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 40 శాతం తల్లులు మాత్రమే తల్లిపాలు ఇవ్వడం జరుగుతుందని, ఇది ఎంత మాత్రం మంచిది కాదని, చాలా తీవ్రమైన విషయంగా భావించాలని కలెక్టర్ అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టాలి అన్నారు. తల్లిపాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం అన్నారు. 50% మంది తల్లులు మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వడం లేదని తెలిపారు. తల్లి–బిడ్డ ఆరోగ్యానికి కనీసం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టాలని తెలిపారు. తల్లిపాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయన్నారు. తల్లిపాల వల్ల శిశువులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. తల్లులు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తల్లిపాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినులు, తల్లులు పాల్గొన్నారు. అనంతరం పాత పాలమూరులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ముగ్గు పోసుకున్న లబ్ధిదారు చిత్రతో మాట్లాడి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆరోగ్యాధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రొ.జయశంకర్ సిద్ధాంతాలను
# భావితరాలకు అందించాలి
**మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్**



**శామీర్ పెట,ఆగస్టు06(ప్రజాదర్బార్):**

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందనీ మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ తేలిపారు. జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం మూడు చింతలపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ సిబ్బందితో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ కోసం పోరాడారని, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఉషారాణి, ఆర్ఐ గౌతమి,శోభారాణి, బిల్ కలెక్టర్లు రాజేష్, భాను ప్రసాద్, దూరేష్, బాలరాజు, పద్మ, విమల,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన
# అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా,కలెక్టరెట్,ఆగస్టు06 (ప్రజా దర్బార్):**

భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహాసీల్దారు కార్యాలయాన్ని బుధవారం అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ...భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తులు ఎంత వరకు పరిష్కారమయ్యాయని శామీర్ పేట తహాసీల్దారు యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ సంయుక్త , కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యం పట్ల
# శాస్త్రీయ చైతన్యం ఉండాలి



**కోదాడ,ఆగష్టు07( ప్రజాదర్బార్):**

విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల శాస్త్రీయ చైతన్యం ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీలాబాయి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బయాలజీ సబ్జెక్టు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రత్యేక శాస్త్రీయ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు రక్త నమూనాలను సేకరించిన తర్వాత వారి వారి బ్లడ్ గ్రూపులు గుర్తించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ధనమ్మ, వెంకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ నిర్మాణానికి
# స్థలం కేటాయించాలి

**నిజాంసాగర్ (జుక్కల్) ఆగష్టు 7, ప్రజా దర్బార్:**

బంజారా భవన్, మందిరం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సవాయ్ సింగ్ కు ఎఐబిఎస్ మండల అధ్యక్షులు గోపిసింగ్,జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లోక్యా నాయక్, తాండ వాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా భవన్, మందిరం నిర్మాణాలకు ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరారు.



# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**తల్లిపాలలో ఉన్న పోషక విలువలను నాటిక ద్వారా వివరించిన సెయింట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు**




**హసన్ పర్తి ప్రజాదర్బార్ ఆగస్టు 7:**
తల్లిపాలలో ఉన్న పోషక విలువలు మరెందులో ఉండవని విషయాన్ని జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు నాటిక ప్రదర్శించి తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా అసంపర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెయింట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల చైర్మన్ పంజాల శంకరయ్య ఆధ్వర్యంలో బిఎస్సి నర్సింగ్ చివరి సంవత్సరం, జిఎన్ఏం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తల్లిపాల విశిష్టతను నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవాలని జరుగుతుందని తల్లిపాలలో ఉన్న పోషకాలతో బిడ్డ ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా జీవిత కాలంలో ఆరోగ్యంతో పాటు అభివృద్ధి చెందుతారని తల్లి పాలతో ఎన్నో లాభాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రణవి నా మైత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ సుజాత, కళాశాల టీచింగ్ ఫ్యాకల్టీ, విద్యార్థిని విద్యార్థులు, పీహెచ్సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



**కోదాడ,ఆగస్టు 07(ప్రజాదర్బార్):**
కోదాడ పట్టణంలోని 25వ వార్డులో నివాసం ఉంటున్న ఉప్పతల లక్ష్మి అనే వివాహిత ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది.
ఇటీవల ఆమె కుటుంబ కలహాలతో సతమతమవుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఆమె మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మృతురాలి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఒకేరోజు మూడు చోట్ల

# బ్యాటరీల చోరీ

**గీసుగొండ, ఆగస్టు 07(ప్రజాధర్బార్):**
నగరంలో వాహనాల బ్యాటరీల చోరీ కలకలం సృష్టిస్తోంది. ఒక్కరోజులోనే మూడు చోట్ల లారీలు, డీసీఎంల నుంచి బ్యాటరీలను దొంగలు అపహరించినట్లు ఫిర్యాదులు అందాయి. చింతల్‌కు చెందిన మహమ్మద్ అలీ, తన లారీని గొర్రెకుంటలోని ఓరుగల్లు లారీ అసోసియేషన్ వద్ద పార్క్ చేయగా, గుర్తు తెలియని వ్యక్తులు అందులోని రూ. 15 వేల విలువైన బ్యాటరీని ఎత్తుకెళ్లారు. ఇదే విధంగా, ధర్మారానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ కూడా తాను అద్దెకు ఉంటున్న ఇంటి పక్కన నిలిపిన లారీ బ్యాటరీని దొంగలు అపహరించినట్లు ఫిర్యాదు చేశాడు. కాగా, రెడ్డిపాలెంకు చెందిన దేవరపల్లి రాజు, చల్ల రఘుపతి రెడ్డి ఫ్యాక్టరీ వద్ద పెట్టిన తన డీసీఎం వాహనం బ్యాటరీ కూడా చోరీకి గురైనట్లు పోలీసులకు తెలిపాడు. ఈ మూడు కేసుల విలువ సుమారు రూ. 45 వేలు ఉంటుందని అంచనా. గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

### అగ్ని బాధిత కుటుంబానికి

## సిపిఎం పార్టీ ఆర్థిక సహకారం

**చర్ల ఆగస్టు 7 ప్రజాదర్బార్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుర్న పల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన ఉయ్యిక మోతయ్య కుటుంబానికి చర్ల సిపిఎం పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ సహకారాలు నిత్యాసర వస్తువులు వంట సామాగ్రి, బియ్యం, బట్టలు దుప్పట్లు కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవనంలో గురువారం పంపిణీ చేశారు. ప్రమాదవశాత్తు ఇల్లు కాలి కాలుపై సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కారం నరేష్ బి నవీన్ దొడ్డి హరినాగవర్మ పొడుపుగంటి సమ్మక్క పాల్గొన్నారు.




### మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత కార్మికులు

# చేనేత ఉత్పత్తుల డిజైన్లు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**
**ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం**
**చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహణ**






**(ప్రజాదర్బార్/ మహబూబు నగర్)**
మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత డిజైన్లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గద్వాల, నారాయణపేట, అమరచింత, కొత్తకోట లు చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి కాంచినట్లు కలెక్టర్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి కంబళ్లను, శాల్స్ ను తయారు చేస్తున్నారని, జిల్లాను కూడా చేనేత ఉత్పత్తులలో ప్రముఖంగా నిలిపేలా కొత్త డిజైన్లతో చేనేత వస్త్రాలు తయారు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ధరించాలని, కనీసం వారానికి ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించాలని కలెక్టర్ కోరారు. మహిళలు మాత్రమే కాకుండా పురుషులు కూడా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ధరించాలని సూచించారు. ఏదైతే వస్త్రాలను ఎక్కువగా కొనడం వలన ధరలు అందుబాటు లోకి వస్తాయని అన్నారు. మనం చేనేత వస్త్రాలను కొనడం వల్ల చేనేత కార్మికులకు ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుందని, అలాగే ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ చేనేత వృత్తి కేవలం వృత్తి కాదు, ఇది ఒక గొప్ప కళ అన్నారు. గొప్ప కళ అయినా చేనేత వృత్తిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బేకరీ అనిత రెడ్డి మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ధరించాలని, నేత కార్మికులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు. వారంలో ఒకరోజు అధికారులు, ఉద్యోగులు విధిగా చేనేత వస్త్రాలు ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. 16 మంది సీనియర్ చేనేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. సమావేశంలో నేతన్న పొదుపు, భద్రత కింద 11,48,800 రూపాయల చెక్కును చేనేత సంఘాలకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాణ అధికారి వెంకటరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్, జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్మాణ అధికారి సంతోష్, చేనేత జోడి శాఖ జిల్లా అధికారి రాజేష్ బాబు, ఏ.డి.ఓ. లావణ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు చేనేత కార్మికులు లేకారులు పట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేనేత స్టాల్ ను ఏర్పాటు చేశారు.

### గుంట్లపెట్, చేడువాయి అంగన్వాడీ కేంద్రలలో

# తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం





**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (8ఆగస్టు ):**
పెంచికల్ పేట్ మండలం లోని గుంట్ల పెట్,చేడువాయి అంగన్వాడీ కేంద్రం లో గురువారం రోజు సూపర్వైజర్ ఎస్కె హసీనా ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన, వెల్ బేబీ షోలు నిర్వహించారు. పుట్టిన పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలను తాగించాలని, ఏడు నెలలతో నుండి పోషకాహారం అంద జేయాలని, బిడ్డ పుట్టిన వెంటనే 24 గంటల్లోపు తల్లిపాలు తాగించాలని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లు,ఆశవర్కర్,ఎంఎల్ హెచ్ పి మరియు అంగన్వాడీ టీచర్ లు రాజేశ్వరి, కవిత, తిరుపతమ్మ, అబ్దుల్ ఉన్నిసా ఆయా లు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము



**వరంగల్ ప్రజాదర్బార్ ఆగస్టు7:**
ఆగస్ట్ 11 మాప్ అప్ (తిరిగి ) ఆగస్ట్18 ,2025న నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ తెలిపినారు .దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినదనీ అన్నారు. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు 99954 బాలికలు , మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు. వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరినారు. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరినారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది దానికి అనుగుణంగా ప్రతి నులిపురుగుల పంపిణీ కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని దానికి అనుగుణంగా కార్యక్రమమును నిర్వహిస్తామని తెలిపినారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా కూడా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మొదలగు వారు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**ముఠా సభ్యుని అరెస్ట్**
**250కేజిల గంజాయి,**
**రెండు కార్లు,6 సెల్ ఫోన్లు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన డిఎస్పి శివరాం రెడ్డి**




**చిట్యాల ఆగస్టు 07 (ప్రజాదర్బార్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒరిస్సా బార్డర్ నుండి తెలంగాణ మీదుగా దేశ రాజధాని ఢిల్లీకి అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి ముఠా సభ్యున్ని నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. చిట్యాల సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి వివరాలను వెల్లడిస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగంగా చిట్యాల ఎస్ఐ రవి కుమార్ తన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, కానిస్టేబుల్ వెంకన్న లతో కలిసి చిట్యాల పట్టణం లో పెట్రోల్లింగ్ విధులు నిర్వహిస్తుండగా సుజనా థియేటర్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న DL4CAN 8182 కారులో ఉన్న 4వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా అందులో ఒకరిని పట్టుబడి చేయడం జరిగింది. అదే సమయంలో ఎస్కార్డ్ గా వస్తున్న DL9CAN 6689 నెంబర్ గల కారును కూడా ఆపగా పోలీసులను చూసి పారిపోవడంతో సిఐ నాగరాజు సంబంధిత పీఎస్ లను అప్రమత్తం చేయడంతో అట్టి కారును కట్టంగూర్ పిఎస్ ఎస్ఐ పట్టుబడి చేసి గంజాయిని గుర్తించడం జరిగింది. పట్టుబడిన నిందితున్ని విచారించగా తనపేరు నూర్ మహ్మద్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి లో గంజాయిని రెండు కార్లలో నింపుకొని నుండి గంజాయి తీసుకొని మనీష్ అలియాస్ రాహుల్ మిశ్రా చెప్పినట్లుగా దేశ రాజధాని ఢిల్లీలో అమ్మడం కోసం తీసుకెళ్తున్నట్లు నేరమంగీకరించడంతో నిందితులపై చిట్యాల పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. నిందితునీ నుండి 250కేజి ల గంజాయి,రెండు కార్లు,6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని పరారీ లో ఉన్న మోనిస్ , బబ్లు, జమీల్, మంగళ్, భాను, కన్హాయి లను త్వరలోనే పట్టుబడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసుని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సీఐ కె.నాగరాజు ఆద్వర్యంలో చిట్యాల ఎస్ ఐ ఎం. రవి కుమార్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, మొహసిన్ పాషా, కానిస్టేబుల్ వెంకన్న, రాజేష్, మహేష్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.



### కరీంనగర్ హాఫ్ మారథాన్

# పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాదర్బార్, కరీంనగర్:**
అక్టోబర్ 12, 2025న జరగబోవు కరీంనగర్ హాఫ్ మారథాన్ 3rd ఎడిషన్ పోస్టర్ ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. గత రెండు సంవత్సరాలు గా నిర్వహించిన హాఫ్ మారథాన్ లు విజవంతమయ్యాయని, ఈ సంవత్సర%శీ% కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన తీసుకవస్తున్న కరీంనగర్ రన్నర్స్ సైకిలిస్ట్ అసోసియేషన్ సభ్యులని అభినంధించారు. ఇందులో 3, 5, 10, 21 కిలో మీటర్ల పరుగు ఉంటుంది. ఆసక్తి గల వారు దిగువ తెలిపిన వెబ్ సైట్ లో రీజస్టర్ చేసుకోగలరు. Https://karimnagarmarathon.com.

### జాతీయ రహదారిపై

# రోడ్డు ప్రమాదం

**నిర్మాణ కార్మికుడు మృతి**

**ఖిలవరంగల్, ఆగస్టు 07(ప్రజాధర్బార్):**
వరంగల్ జిల్లా, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్కులపల్లి బోడ్రాయి వద్ద జాతీయ రహదారి 563పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బొల్లికుంట గ్రామానికి చెందిన గుండల కృష్ణ (45) బుధవారం రాత్రి తన బైక్‌పై (నెం. %ఃూా-36-=%-5535) పని ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా, ముస్కులపల్లి బోడ్రాయి వద్ద ఉన్నట్టుండి ముందు వెళ్తున్న లారీ (నెం. %ఃూా-05-ం+%-4966) అకస్మాత్తుగా బ్రేకులు వేసింది. దాంతో కృష్ణ బైకు లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడికి తల, చేతులు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని వెంటనే 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి 1.45 గంటల సమయంలో మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి గుండల అమృతమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ మక్క మనియా (కాకినాడ)గా గుర్తించారు. ఈ ప్రమాద స్థలాన్ని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ వెంకటేష్, సీఐ ఓ. రమేష్ పరిశీలించారు.

### భూ వివాదంలో బెదిరింపులకు

# పాల్పడిన వ్యక్తి అరెస్టు

**ఖిలవరంగల్, ఆగస్టు 07(ప్రజాధర్బార్):**
భూముల విక్రయాల విషయంలో బెదిరింపులకు పాల్పడిన ఒక వ్యక్తిని అజం జహి మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హనుమకొండలోని విద్యారణ్యపురానికి చెందిన సంగు గోవర్ధన్ రెడ్డి, అతని భాగస్వాములు ఖిల వరంగల్ శివారులో భూమిని కొనుగోలు చేసి ప్లాట్లుగా విక్రయించారు. ఈ లావాదేవీలకు సంబంధించి, ఉర్సు మండలం, కాశీకుంటకు చెందిన బండి సుభాష్ అనే వ్యక్తి గోవర్ధన్ రెడ్డిని పదేపదే ఫోన్ ద్వారా బెదిరించాడు. "మీరు విక్రయించిన ప్లాట్లలో నాకు పావు వాటా ఇవ్వాలి, లేకపోతే మిమ్మల్ని చంపేస్తాను. నేను మూడు జిల్లాలకు నక్సలైట్ కార్యదర్శిగా పనిచేశాను. నా దగ్గర తుపాకీ ఉంది, దానితో మిమ్మల్ని చంపగలను" అని హెచ్చరించాడు. ఈ బెదిరింపుల నేపథ్యంలో గోవర్ధన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదైంది. అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుభం ప్రకాష్ ఆదేశాల మేరకు, అజం జహి మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ బోల్లం రమేష్ బండి సుభాష్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# నాణ్యమైన విద్యను అందించాలి

**రాష్ట్ర పరిశీలకుడు జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి**



**ములుగు, ఆగస్టు 07(ప్రజాదర్బార్):**
జిల్లాలో ఆగస్టు 6, 7 తేదీలలో పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు, ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి ములుగు జిల్లాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జంగాలపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగాలపల్లి, కాసిన్ దేవి పేట, తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి పాఠశాలలను, ఏడవ తేదీన జిల్లా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల జిల్లా మేనేజర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలు అన్నింటిని క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. యుడైస్ ప్లస్ యందు పాఠశాల ఉచితమైన సమగ్ర సమాచారం పొందుపరచాలని, ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయబడి ఉండాలని వారు అన్నారు.భవిత కేంద్రాల మైనర్ రిపేర్ పూర్తి చేయించాలని, దివ్యంగ విద్యార్థులకు అన్ని రకాల విద్యా సౌకర్యాలు కల్పించాలని, పుస్తకాలు, యూనిఫాం, ఉల్లాస్ రిసోర్స్ పర్సనల శిక్షణ విజయవంతం చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థుల అన్ని విషయాలు అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల జిల్లా మేనేజర్ అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,ఉల్లాస్ మండల రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

## జాతీయ చేనేత దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 7,ప్రజా దర్బార్:** జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మగ్గం చీరలు, పట్టుచీరలు అంతే నారాయణపేట అనే విధంగా పేరుగాంచింది అన్నారు.రాను రాను నేతన్నలు తగ్గడంతో బంగారు కు ప్రసిద్ధిగా నారాయణపేట నిలిచిందన్నారు.నేతన్నలకు సరైన వసతులు లేక అభివృద్ధి చందక ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో మీతన్న కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వృత్తిలో భాగంగా లాభం తక్కువ ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వృత్తిని వదిలి ఉండలేక జీవనం సాగిస్తున్నారన్నారు.చేనేత కుటుంబాల అభివృద్ధి కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి ఉపాధ్యాయ కల్పించడానికి కృషి చేయాలని కమిటీ అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాంబారి శ్రీనివాస్,తాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి తిలక్, కార్యవర్గ సభ్యులు నీలి బాలరాజ్,గడ్డం నరసింహులు,తాటి నారాయణ,స్వర్గం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీల 42శాతం రిజర్వేషన్ బిల్లును

## తక్షణమే పార్లమెంట్‌లో చట్టం చేయాలి

**బీసీ రిజర్వేషన్ కు దళిత జర్నలిస్టుల ఫోరం సంపూర్ణ మద్దతు,**
**దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశ పోగు జాన్,**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (ప్రజా దర్బార్)** బీసీల 42 శాతం రిజర్వేషన్ న్యాయమైనదని, ఈ పార్లమెంటు సమావేశంలో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్లో చర్చ జరపాలని బీసీల న్యాయమైన కోరికను వెంటనే అమలు పరచాలని, బీసీలు వారు అడుగుతున్న రిజర్వేషన్లు న్యాయ బద్ధమైనవని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీ తీర్మానం చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో తీర్మానం చేసి వారికి రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. వెంటనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రం కూడా బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని, కాశపోగు జాన్ డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల బిల్లుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇన్ చార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మంత్రులకు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

### అర్హులైన పేదలకు

## అందని ఇందిరమ్మ ఇండ్లు..!

**కాంగ్రెస్ నాయకులు చెప్పినోళ్ళకే ఇందిరమ్మ ఇల్లు**

**ఇందిరమ్మ పాలనలో అర్హులైన వారికీ అందని సంక్షేమ పథకాలు**

**బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**



**హుస్నాబాద్ ఆగస్టు 7 (ప్రజాదర్బార్)** కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు కానీ ఇందిరమ్మ ఇండ్లు గాని లభించడం లేదని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకులే పెత్తనాన్ని చెలాయిస్తూ వారు చెప్పిన వారినే ఎంపిక చేస్తూ గ్రామాలలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టిస్తాం అని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెతల్లో వేరు మాటల్లో వేరుగా ఉందని, గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీలల్లో కాంగ్రెస్ నాయకులానే నియమించుకోని వారి కనుసైగల్లోనే నడిపిస్తున్నారని, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు కావలనంటే కాంగ్రెస్ నాయకుల చుట్టూ తీరుగల్సిందే తప్ప వేరే మార్గం లేదు అనేక గ్రామాలల్లో ఇందిరమ్మ పథకానికి అర్హులైన పేదలకు కుడా ఇల్లు రాక ఆవేదన తో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజమైన పేదలపై ప్రేమ ఉంటే ఇల్లు మంజూరి పై గ్రామాలల్లో గ్రామ సభలు పెట్టి మంజూరు చేసిన ఇండ్ల జాభితా ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు మొదటి విడుత లో దాదాపు కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇండ్లు కేటాయించారని అర్హులైన పేదలు గ్రామాలలో అధికార పార్టీ నాయకులను నిలదిస్తే రెండవ విడుతలో మంజూరు అవుతాయి అని మభ్యపెడుతున్నారని,కనీసం ఇప్పటికైన నిజమైన పేదలను గుర్తించి ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

### చేనేత వస్త్రాలు భారతీయ

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక**

**తిరంగా అభియాన్ ప్రోగ్రాంను సక్సెస్ చేయాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**ప్రజాదర్బార్, కరీంనగర్:** చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని , చేనేత పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు




సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం రోజున తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ,బిజెపి నేత మాజీ జెడ్పిటిసి ల ఆధ్వర్యంలో మండలంలోని పచ్చునూర్ , తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం మండల కార్యాశాల , తిరంగా అభియాన్ ప్రోగ్రాం కు సంబంధించిన సన్నాక సమావేశం జరిగింది. ఆయా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి , చేనేత కార్మికులను గౌరవించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా 1905 లో బ్రిటిష్ ఉత్పత్తులను బహిష్కరించడం ద్వారా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందన్నారు. ప్రధానంగా ఈ ఉద్యమం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, స్థానిక చేనేత పరిశ్రమను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు కొనసాగిందన్నారు. భారత్లో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని , గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తుందన్నారు. చేనేత పరిశ్రమతో ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కట్టుబడి పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తిరంగా అభియాన్ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతిని విశ్వానికి చాటి చెప్పడం జరిగిందన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలు నేడు ప్రపంచ దేశాలు గుర్తించాయని , , దేశంలో ఉండే కాంగ్రెస్ , ఇతర ప్రతిపక్ష పార్టీలకు మాత్రం గుర్తించడం లేదని , ఆపరేషన్ సింధూరపై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తూ దేశాన్ని కించపరిచేలా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు . బిజెపి నాయకులు కార్యకర్తలు తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా దేశ , త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలు , గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించేలా, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా తిమ్మాపూర్ , పచ్చునూరు గ్రామాలలో పలువురు చేనేత వృత్తిదారులు, కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసి ఒడ్డె రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు, జిల్లా ఈసి సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,తమ్మనవేణి రాజు యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,కానుగంటి మధుకర్ రెడ్డి,రామిడి మహేందర్ రెడ్డి,ఉప్పులేటి జీవన్,వీణవంక అంజి,ఈగ వెంకటేశం, అందె శేఖర్,చేనేత సంఘం నాయకులు అడిచర్ల రవి, లక్ష్మణ్,పిస్క భూమేష్,రాజ్ కుమార్,బండి స్వామి,కాల్వ శ్రీనివాస్, మల్లేశం గౌడ్,మహేష్,కామెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ అంకిత్ కుమార్ వార్షిక తనిఖీలు

**హరితహారంలో పాల్గొని మొక్కలు నాటిన అధికారులు**

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 07(ప్రజాధర్బార్):** వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మామునూరు సబ్ డివిజనల్ పోలీస్



కార్యాలయాన్ని వార్షిక తనిఖీల నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎన్.



వెంకటేష్ ఆయనకు స్వాగతం పలికారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో డీసీపీ పాల్గొన్నారు. జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థులు, పోలీసులు కలిసి 250 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సబ్ డివిజన్ కార్యాలయంలోని రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో మామునూరు, పర్వతగిరి,



ఏనుమాముల, గీసుకొండ సీఐలు ఓ. రమేష్, రాజగోపాల్, సురేష్, మహేందర్ తో పాటు ఆయా స్టేషన్ల ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించకుంటే పోరాటం తప్పదు

**జి ఎన్ పి ఎస్ హెచ్చరిక**

**గొర్రెలు, మేకలకు వివిధ వస్తున్న వివిధ రోగాలకు ఉచితంగా వట్టల మందులు, వాక్సిక్ ఇవ్వాలి**

**వరంగల్ ప్రజాదర్బార్ ఆగస్టు 7:** 1016-659 జీవోలప్ర కారం ప్రభుత్వం భూములు గొర్రెరు మేకల మేత కోసం కేటాయించాలనీ గొర్రెలు పంపిణీ 2 లక్షల నగదు బదిల ద్వారా అమలు చేయాలని కోరుతూ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రాధా కిషన్ కి వినతిపత్రం ఇచ్చి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ గొర్ల కాపర్ల సమస్యలు ప్రభుత్వం జిల్లాఅధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన.లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు సంవత్సరానికి 3 సార్లు నట్టల నివారణ మందులు పంపిణి చేస్తామని చెప్పే 20 నెలలు అవుతున్న వేటికి పంపిణి చేయాలేదు, గొర్రెలు, మేకలకు సీజన్ వారిగా వస్తున్న వివిధ రాగాలకు ఉచితంగా మందులు, వ్యాక్సిన్ పంపిణి చేసిమూగ జీవాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకల మేతకోసం గాచ ప్రభువ 559,1016 డి జి.వో ప్రకారం చెరువు చెరువు శిఖం . ప్రభుత్వ తుమ్మ చెట్లు గొర్ల కాపర్ల సొసైటీలకు గొర్ల, మేకల మేత ఇవ్వాలి భూములు లేని దగ్గర ప్రభుత్వమే కొని ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్ల కురుమలందరికి గొర్లు పంపిణీ చేసి కోటీశ్వరులను చేస్తామని చెప్పి మోసం చేసింది ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రెండు లక్షల నగదు బదిలీ తోటి గొర్ల పంపిణీ చేస్తామని చెప్పి కట్టిన డిడిలను వాపసు చేసి గొర్ల కాపరులకు అన్యాయం చేసిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ నగదు బదిలీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గొల్ల కురుమల అందరిని సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంద్రకోటి కుమార్ పిడుగు రాజేందర్ పాల్గొన్నారు.



### చెట్లే అన్నదమ్ములుగా

## రాఖీలు కట్టిన విద్యార్థినులు

**ప్రజా దర్బార్ ఆగస్టు 7 కోడంగల్ :-** అన్నా, చెల్లెళ్ళ మధ్య ఉన్న అనుబంధాలకు సూచకంగా దేశ వ్యాప్తంగా రాఖీ పండుగ నిర్వహించుకుంటుంటే.. కొడంగల్ పట్టణంలోని ఇండస్ వ్యాలీ ప్రైవేట్ పాఠశాలలో వినూత్నంగా “మనం చెట్లకు రక్షణ-చెట్లు మనకు రక్షణ” అంటూ వృక్షాలకు రాఖీలు కట్టి వినూత్న రీతిలో రాఖీ పండుగ వినూత్నంగా రక్షాబంధన్ మహోత్సవాన్ని జరుపుకున్నారు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి స్వయంగా రాఖీలను వివిధ ఆకారాలలో తయారు చేసుకొని “వృక్షో రక్షతి రక్షితః” అంటూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష మనందరం దేశానికి రక్షా అని ప్రతిజ్ఞ



చేశారు,పాఠశాల ఆవరణలో చెట్లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఇండస్ వ్యాలీ పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల ద్వారా పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుందని తెలిపారు, పర్యావరణాన్ని కాపాడితే అది మానవాళి మనుగడను కాపాడుతుందన్నారు, పాఠశాల ఆవరణలో ప్రతి విద్యార్థి మొక్కలు నాటి, వాటిని దత్తత తీసుకుని సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు మేలు

**సిడబ్ల్యు సి కృష్ణవేణి**



**చిట్యాల ఆగస్టు 07(ప్రజా దర్బార్)** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సిడబ్ల్యుసి కృష్ణవేణి అన్నారు. తల్లిపాల వారోత్సవంలో భాగంగా చిట్యాల మండలం నేరడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు వెంటనే పట్టించాలని తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటాడని తల్లిపాలు బిడ్డ మేధాశక్తిని మెరుగు పరచడానికి తోడ్పడతాయని విరేచనాలు నిమోనియా వంటి వ్యాధుల నుండి రక్షిస్తాయనీ భవిష్యత్తులో రక్తపోటు మధుమేహం ఊబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయన్నారు.మన ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ నకిరేకంటి సునీత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హేమ,జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు ఉమారాణి, ఏఎన్ఎం విజయ,అంగన్వాడి టీచర్లు అలివేలుమంగ,సుజాత, జ్యోతి, నాగరాణి, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యకు ఉల్లాస్



**ప్రజా దర్బార్ కొడంగల్ ఆగస్టు 5 : -** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చలనా లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ పథకాన్ని అమల్లోకి తెచ్చిందని ఉల్లాస్ జిల్లా అధికారి శ్రీనివాసులు, ఎంఈఓ రామ్ రెడ్డి లు అన్నారు, కోడంగల్ లోని ఐకెపి, మెప్మా శాఖల ఆర్ పి, సీసీలతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షర జ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

మహిళా సంఘాల్లో ఉన్న సభ్యుల్లో కేవలం 50 శాతం మందికి మాత్రమే సంతకం చేయడం వచ్చని మిగిలిన సగం శాతం మంది వేలిముద్రలు వేస్తున్నారని అలా కాకుండా అందరికీ చదవడం, రాయడం రావాలన్నదే ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు, మండలంలోని నిరక్షరాస్యులైన వయోజనులు ఆయా గ్రామాలలో వివో ఏ, సీసీ, ఆర్పీల దగ్గర నమోదు చేసుకోవాలన్నారు, ఆగస్టు 15 నుండి బోధన కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎపీఎం వెంకన్న. ఐకెపి గోపాల్. సీసీలు. ఆర్పీలు. సిఆర్పి శ్రీనివాస్. కంప్యూటర్ ఆపరేటర్ వెంకటయ్య పాల్గొన్నారు.

### బి స్మా ట్ జిల్లా ఉపాధ్యక్షులుగా

## గంగారవేణి రవి ఎన్నిక



**హుస్నాబాద్ ఆగస్టు 7 (ప్రజాదర్బార్)** బీ స్మాట్ (బడ్జెట్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి అధ్యక్షతన జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నికలలో హుస్నాబాద్ పట్టణం నవ భారత్ ఇ.మీ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ గంగారవేణి రవి ని సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్ని ఉన్నారని జగ్గు మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కరస్పాండెంట్ రవి ని శాలువాతో, బొకే తో సన్మానించి గిఫ్ట్ ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసి ఇంకా ఉన్నత పదవులు సాధించాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అభినందన సభ వేళ..

### మూడు గంటలకు మధ్యాహ్న భోజనమా?

**మాడుగుల ఆగస్టు7( ప్రజాధర్బార్)** ఎంకిపెల్లి ఏవడికో మూడిన సామెత చందాన మాడుగుల మండలంలోని ఇర్విన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన అభినందన సభ విద్యార్థుల పాలిట శాపంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్ఎం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.పాఠశాలలో పదవ తరగతి చదివి మంచి మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు నిర్వహించిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈవో సుసింధర్ రావు సమక్షంలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఇతరులు హెచ్ఎం దృష్టికి తీసుకువస్తేనే మూడు గంటలకు మధ్యాహ్న భోజనం పిల్లలకు పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

ఈ విషయంపై స్థానిక విలేకరులు ఎంఈఓ సర్దార్ నాయకును వివరణ అడగగా సమావేశం ఆరంభానికి ముందే స్నాక్స్ పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం ఆలస్యంగా పెట్టినట్లు చెప్పారు. అభినందన సభ మంచి ఉద్దేశమే అయినా భోజనం తదుపరి సమావేశం కొనసాగిస్తే ఎమన్నా ఇబ్బంది అవుతుందా అని అక్కడే ఉన్న డీఈవో, ఎంఈఓ సైతం పట్టించుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి విమర్శలు వెలువెత్తుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్ దీనిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతుండడం గమనార్హం.

## పుట్టిన పసిపాపలకు తల్లి ముర్రిపాలు తాగించాలి



**మర్పల్లి ఆగస్టు 7. ప్రజా దర్బార్.**
పుట్టిన పసిపాపలకు విధిగా తల్లి యొక్క మర్రిపాలు తాగించాలని వికారాబాద్ జిల్లా మర్పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరి మరియు ఏఎన్ఎం తెలిపారు. గురువారం నాడు మరుపల్లి మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ గౌతమి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల తల్లులు ముర్రుపాలు తాగించడానికి అవగాహన లేక మురుపాలు తాగించడం లేదని అన్నారు. తల్లిపాలలో బలవర్ధకమైన పోషకాలు ఉంటాయి అని అందుకు తప్పకుండా పసిపిల్లలకు మురుపాలు తాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## పిల్లల ఆలోచనలు తెలుసుకోవాలి



**దండేపల్లి, ఆగస్టు 7(ప్రజా దర్బార్) :**
పిల్లల ఆలోచన విధానాన్ని తల్లిదండ్రులు తెలుసుకోవాలని జిల్లా జెండర్ ఈ క్వాలిటీ కోఅర్డినేటర్ విజయలక్ష్మి సూచించారు.దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఏవి మంచి స్పర్శ, ఏవి చెడు స్పర్శ,శరీర భాగాలపై అవగాహన కల్పించారు.
అనంతరం తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల అభిప్రాయాలకు, మాటలకు విలువ ఇచ్చినప్పుడే వారి ఆలోచనలు మనతో పంచుకొని అవకాశం కల్పించినప్పుడే పిల్లలపై జరిగే అఘాయిత్యాలను ముందస్తుగా మనం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, అంగన్వాడి టీచర్ లక్ష్మి, మనోరమ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈత మొక్కలను సంరక్షించాలి



**యాదాద్రి(తుర్కపల్లి)ఆగస్టు 07(ప్రజాదర్బార్)**
గురువారం మండలం లోని పల్లెపహాడ్ గ్రామం లోఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెం డెంట్ విష్ణుమూర్తి,ఎంపీడీఓ గీతారెడ్డి తదితరులు ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ విష్ణుమూర్తి మాట్లాడుతూ నాటిన ఈత మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మొక్కలు ఎండిపోకుండా నీరుపోసి సంరక్షించాలని సూచించారు. మండలం లోని ప్రతి గ్రామానికి 500మొక్కల చొప్పున 15000 మొక్కలు నాటించడం జరిగిందని ప్రభుత్వం గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఈత వనాలు అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ దిపిక, సబ్ ఇన్స్పెక్టర్ విజయ సారధి, ఏపీ ఓ ఎర్ర నారాయణ, ఈసీ యశోద, జ్యోతి, పీస్ మని ప్రసాద్, గ్రామ గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి(బీబీనగర్) ఆగస్టు 07 (ప్రజాదర్బార్)**
కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, కడెం రాజేష్ బాబు, రక్తనీ కృష్ణ, మహాదేవపూర్ ఆలయ చైర్మన్ శివారెడ్డి, నాయకులు దేశ ముత్యాల గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, బింగి శ్రీనివాస్ కొండల్ రెడ్డి, జంగయ్య గౌడ్, ఎండి అక్బర్, బెండే ప్రవీణ్, సామల వేణు, పంజాల ఆంజనేయులు గౌడ్, నరేష్, మహేష్, కొండల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, పాండు గౌడ్, దూడల మధు గౌడ్, ఉప్పలయ్య, రాములు నాయక్, రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, శ్రీకాంత్, మైపాల్ రెడ్డి వంశి గౌడ్, రవి గౌడ్, ఎండి మస్తాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరిగే శ్రీధర్, ఎండి అప్రోచ్, దేశం విజయ్ గౌడ్ పాల్గొన్నారు.



# గీత కార్మికుల హక్కులకై పోరాడుదాం

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

**సుందరగిరికి చేరుకున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర**

**బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన గీత కార్మికులు**



**చిగురుమామిడి, ఆగస్టు 07 (ప్రజాదర్బార్):**
అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, గీత కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరుల యాదిలో చైతన్య యాత్ర కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చేరుకున్న యాత్రకు గౌడ సంఘం నాయకులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరై గురువారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యతోపాటు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 2నుండి 18వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర వివిధ మండలాల మీదుగా కొనసాగుతుందని చెప్పారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్లుగీత కార్మికుల కొరకు ప్రజల కొరకు అహర్నిశలు పనిచేసి ఈ ప్రాంతంలో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరుడైన దేశిని చిన్నమల్లయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బైకు ర్యాలీ ప్రారంభం చేసి జిల్లా నలుమూలల్లో అమరులను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా 18న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. జిల్లాలోని కల్లుగీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957లో 67సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు, చెట్టుపై గీత కార్మికునికె హక్కు, ఎక్స్ గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లుగీత వృత్తిపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్, కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారన్నారు. ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయని, కల్లుతో పాటు నీరా, తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12కోట్ల 94లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గైని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్, కక్కెర్ల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి చిన్నరాజయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల సంఘం ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, గుడాల సంపత్ గౌడ్, తాళ్లపల్లి చిన్నచంద్రయ్య గౌడ్, కక్కెర్ల హనుమండ్లు గౌడ్, కక్కెర్ల చంద్రయ్య గౌడ్, మిడ్డి మల్లేష్ గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, కక్కెర్ల వెంకటస్వామి గౌడ్, కక్కెర్ల రాజయ్య గౌడ్, ముంజల లచ్చయ్య గౌడ్, కక్కెర్ల నారాయణ గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, కక్కెర్ల చంద్రయ్య గౌడ్, బొమ్మగాని రాజు గౌడ్ , కక్కెర్ల రాజు గౌడ్, బొమ్మగానీ కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు విషయంలో పి.ఎ.సి.ఎస్/ఐకెపి లతో అధికారులతో సమావేశం

**నిర్వహించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)**



**మహబూబునగర్, ఆగస్టు 7 (ప్రజాదర్బార్):**
రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఖరీఫ్ వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై గురువారం ఐకెపి/పి.ఎ.సి.ఎస్ అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అందుకు సంబంధించి ఇప్పుడే ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర సింహారెడ్డి పిఎసిఎస్/ఐకెపి అధి కారులను ఆదేశించారు. ధాన్యం నింపడానికి సరిపోయిన గన్ని బ్యాగులు, ధాన్యం తడవకుండా ఉండడానికి ధర్పాలిన్ లు, సుత్తిలి దారాలు, తదితర అన్ని రకాల వస్తువులను ముందస్తుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అన్ని సిద్ధంగా ఉంచుకొని ఖరీఫ్ సీజన్లో కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్ లను తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, ప్రాథమిక సహకార సంఘాల అధికారులు, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

# పని చేస్తున్నా ఇబ్బందులకు గురిచేస్తున్నారు

**జిల్లా ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది**



**ములుగు, ఆగస్టు 7 (ప్రజాదర్బార్):**
జిల్లా ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందిని విధులు సరిగా నిర్వహించడం లేదని సూపరిండెంట్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.30 పడకలు ఉన్నప్పటి డ్రెయినేజీ పైపు లైను 200 పడకలుగా మారినప్పటికీ అదే డ్రైనేజీ వ్యవస్థ ఉండడం తో ఎన్ని సార్లు శానిటేషన్ సిబ్బంది పనిచేసినా సూపరిండెంట్ ఇబ్బంది పెడుతున్నారని,అంతేకాకుండా సిబ్బందిలో కొంతమందిని మెడికల్ కాలేజీకి తరలించి జిల్లా ఆసుపత్రిలో 500 వరకు ఓపీ ఎక్కువ కావడ వల్ల ఉన్న కొద్దిమంది సిబ్బందితో అధిక పనిచేపిస్తుడం జరుగుతుందన్నారు. సూపరిండెంట్ డ్రైవర్ శానిటేషన్ సిబ్బందితో వ్యక్తిగత పనులు చేయాలని లేకుంటే సూపరిండెంట్ తో చెప్తానని బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఇప్పటివరకు టి.వి.వి.పి సిబ్బందితోనే పని చేయిస్తున్నారని కొత్తగా ఎవరు రాకపోవడంతో పని భారం మాపై మోపుతున్నారని పేర్కొన్నారు. శానిటేషన్ సిబ్బంది యొక్క శ్రమ దోపిడీ చేస్తూ.. సరిగా విధులు నిర్వహించడం లేదని నిందలు మోపడం సరిపడ సిబ్బందిని నియమించాలని,మమ్ములను బెదిరింపులకు గురిచేస్తున్న వారిపట్ల ఉన్నతాధికారులు దృష్టి పెట్టీ మాకు న్యాయం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**శానిటేషన్ సూపర్వైజర్ :**
చరవాణి ద్వారా సూపర్వైజర్ వేణును సంప్రదించగా ఆసుపత్రిలో అధిక ఓపీ సేవల కారణంగా కొద్దిమంది సిబ్బందితో పనిచేయడం కష్టంగా మారిందని,ఉన్న వారితోనే శానిటేషన్ చూపిస్తున్నపటికీ మా అడ్మినిస్ట్రేషన్ అధికారుల ద్వారా మాకు నోటీసులు పంపంచి ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సరిపడా నిబ్బందిని నియమించి సమస్యలను పరిష్కరించాల్సిన సూపరిండెంట్ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని చరవాణి ద్వారా తెలిపారు.



**సూపరిండెంట్ వివరణ:**
ఎలాంటి సమస్య ఉన్న తనతో చర్చించవచ్చని, ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే నాకు చెప్పిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ సిబ్బందిని నియమించే అధికారం తనది కాదని ఈ విషయాన్ని మంత్రి కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు.
రోగులకు సేవలు అందించడంలో వైద్య సిబ్బంది శానిటేషన్ కొరత ఉన్నప్పటికీ వారితోనే పనిచేపిస్తున్నాము తప్ప ఎవరిని ఇబ్బందులకు గురి చేయడం లేదని వివరణ అందించారు.

# తక్కళ్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభం

**నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి**

**పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి**

**ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు**




**ప్రజాదర్బార్, యాచారం, ఆగస్టు 07:**
నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో గాను ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవి రాజు అన్నారు. గురువారం రోజు యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామ పరిధిలో భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను యాచారం సీఐ నందిశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ కేపీవి రాజు మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇవి స్థిరంగా పనిచేస్తూ, నేరాలను ముందే నివారించగలవు. సీసీ కెమెరాల సమక్షం నేరస్తులను భయ పెడుతుంది. ప్రజలు, పోలీసులు కలిసి పనిచేస్తేనే లా & ఆర్డర్ కాపాడ గలమన్నారు. యువత చెడు దారులు తొలగించా లని, రానున్న వినాయక చవితిని శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. నేర నివారణపై పలు అంశాలు సూచించి, సీసీ కెమెరాల ప్రాముఖ్యత ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం మాట్లాడుతూ ముందుగా ఇబ్రహీంపట్నం ఏసిపి యాచారం సీఐ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిగా కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఎస్ఆర్చైచ్ హేర్చరీస్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంతోష, పంచాయతీ కార్యదర్శి గోపాల్, గడల మల్లేష్, కోరే జగదీష్ రావు, రామాచారి, దొర్నాల జనార్దన్ రావు, పడకంటి నితిన్, కృష్ణ, ఎస్సార్ హేచరీస్ హచరి ప్రతినిధి సుమన్ రెడ్డి, బుచ్చయ్య, సంజీవ, తులసి, ఎస్పై మధు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో హెచ్ఐవి ఎయిడ్స్ టిబిలపై అవగాహన అవసరం

**డిఎంహెచ్వో అప్పయ్య**




**వరంగల్ ప్రజాదర్బార్ ఆగస్టు 7:**
విద్యార్థి దశ నుండే హెచ్ఐవి, ఎయిడ్స్ టీబి లపై పై అవగాహన కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరే అప్పయ్య విద్యార్థులకు సూచించారు. జిల్లా హెచ్ఐవి/ ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ యూత్ ఫెస్టులో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా లష్కర్ బజార్ ప్రభుత్వ పాఠశాల లో హెచ్ఐవి, టీబీ, బ్లడ్ డొనేషన్ ల పై క్విజ్ పోటీ ని జిల్లాలోని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించారు. ప్రథమ బహుమతి పొందిన చిరంజీవి దీక్ష, వెన్నెల కడిపికొండ విద్యార్థులకు వెయ్యి రూపాయల నగదు బహుమతి ద్వితీయ బహుమతి పొందిన చిరంజీవి సహస్ర, సౌమ్య శ్రీ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు ఐదు వందల రూపాయల నగదు బహుమతి ని ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన అందించి అభినందనలుతెలియజేసారు.జిల్లా లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు జాతీయ స్థాయి లో కూడా విజేతలు గా నిలవాలని జిల్లాకోర్డినేటర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మాదన్మోహన్ రావు కౌమరదశలో ఉన్న ప్రతి ఒక్క యువతి యువకులు వ్యక్తి గత పరిశుభ్రత, హెచ్ఐవి/ టిబి పట్ల అవగాహనా పెంపొందించుకొని జాగ్రత్త గా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అది మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని సూచించారు. అంటు రోగాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తత అవసరమని ముఖ్యంగా కౌమార దశలో ఉన్న బాల బాలికలు హెచ్ఐవి ఎయిడ్స్ టిబి లాంటి రోగాల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి, డెమో వి. అశోక్ రెడ్డి, సూపర్వైజర్ రామకృష్ణ, అకౌంటెంట్ కమలాకర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**




**అల్వాల్, ఆగస్టు 8 (ప్రజాదర్బార్):**
డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని అలవాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ సర్కిల్, అల్వాల్ డివిజన్ పరిధి ఆనందరావు నగర్ కాలనీలో రూ. 7 లక్షల వ్యయంతో మంజూరైన సివరేజ్ పనులను ఆమె ప్రారంభించారు. అధికారులు కృష్ణమాచారి, శేఖర్, ఇబ్రహీం, కాలనీ ప్రతినిధులు డాక్టర్ హరిబాబు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రేవతి, నాయకులు యాదగిరి గౌడ్, లింగారెడ్డి, సాజిద్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి, ఆగస్ట్ 7, (ప్రజాదర్బార్):**
అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎంఆర్ ఎఫ్ ను సద్వినియోగం చేసుకో వాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి సహా యనిధికి (సీఎంఆర్ ఎఫ్ ) దరఖాస్తు చేసు కున్న పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన ఎల్ ఓసీ, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే, తన క్యాం పు కార్యాలయంలో పంపిణీ చేశారు. వీరిలో మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన రమేష్‌కు రూ 2,00,000,రవీంద్ర ఆదిత్య కు రూ 1,70,000, రాకేష్ కు రూ 60,000, నేరేడ్ మెట్ నగర్ డివిజన్ కు చెందిన సరిత కు రూ 20,500, జయశ్రీ కు రూ 60,000, సత్తమ్మ కు రూ 30,000, వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన శిరీష కు రూ 27,000, సుబ్బయ్యకు రూ 60,000, లావణ్యకు రూ 59,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన సుధాకర్ కు రూ 22,500, గౌతంనగ ర్ డివిజన్ కు చెందిన రజితకు రూ 24,000, బాలమ్మకు రూ 16,500, సారిక కు రూ 31,000,రాణిదాస్ కు రూ 28,500, మొహమ్మద్ రఫీకి రూ 36,000 చెక్, ఎల్ ఓసీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత, మాజీ కార్పొరేటర్ మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, మేకల రాముయాదవ్, చిన్న యాదవ్, నవీన్ యా దవ్, బైరు అనిల్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మధు సూదన్ రెడ్డి, చిన్నం శ్రీనివాస్, శివగౌడ్, బాల కృష్ణ, ప్రశాంత్ రెడ్డి, పవన్, రేవంత్ రెడ్డి, సర్వే నరేష్, నవీన్ యాదవ్, సుమన్ గౌడ్, ఉమేష్, ఫరీద్, సంపత్ యాదవ్, శ్రీనివాస్, వెంకటేష్, శ్రీధర్ రెబ్బ వాసు, విజయ్, అరుంధతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ఆసుపత్రిని సందర్శించిన

## కీటక జనిత నియంత్రణ జాయింట్ డైరెక్టర్



**ములుగు, ఆగస్టు 07(ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కీటక జనిత నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో వచ్చే కీటక జనత మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని అన్నారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకులో అన్ని గ్రూపుల రక్త నిల్వలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని టీ హబ్ ల రక్త పరీక్షలు నిర్వహించి సరియైన రిపోర్టులను అందించి హాస్పిటల్ లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రశేఖర్, హాస్పిటల్ అడిషనల్ డైరెక్టర్ గఫర్,టీ- హబ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి, ధర్మానికి

# రక్షగా నిలుద్దాం

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా రక్షాబంధన్ ఉత్సవం



**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ :**

జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నా చెల్లెలు,అక్కా తమ్ముల ప్రేమ, అనురాగం,ఆప్యాయతలు వెల్లివిరిసే విధంగా,సమాజం పట్ల,ధర్మం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేసే విధంగా రక్షాబంధన్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పురుషులకు రక్షాబంధన నిర్వహించారు.సామూహికంగా మంగళహారతులు పట్టారు.అనంతరం తీపి మిఠాయి పంచుకున్నారు.అనంతరం 'నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష,మనందరం దేశానికి, ధర్మానికి,సమాజానికి రక్షగా నిలుద్దాం' అంటూ సంకల్పం చేసారు.ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సమాజమే మన కుటుంబంగా భావించి ప్రతీ స్త్రీలో మాతృమూర్తిని,సోదరిని చూసుకోవాలని తద్వారా పరస్పర అనుబంధం,విలువలతో కూడిన సమాజాన్ని నిర్మాణం కోసం మన బాధ్యత పెరుగుతుందని అన్నారు.లవ్ జిహాద్ వంటి కుట్రల్లో చిక్కకుండా మన ఆడపడుచులను కాపాడుకోవాలన్నారు.ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల నివారణకు మనమంతా బాధ్యతగా కృషిచేయాలన్నారు.యువతి యువకులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని,కట్టు బొట్టు మాట,గుడి బడి నుండే మార్పు మొదలవ్వాలని,అందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ,విశ్వహిందూ పరిషత్ మాతృ మండలి సభ్యులు గజ్జెల అబేడేలు,ఇక్కా జ్యోతి,ఇందిర,మంజుల, కవిత సుజాత,శ్రీవాణి తదితర మహిళలు పాల్గొనగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం,బచ్చు బాలనారాయణ,కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్,యెలసాని రాంబాబు,పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు,ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్,సుల్తాన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుందారపు భైరునాథ్,రాజేశ్వర్ భార్గవ,పోచన్న,యాదగిరి రెడ్డి,భజరంగ్ దల్ అనిల్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన

## ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు

**సుల్తానాబాద్, ఆగస్టు 7 (ప్రజా దర్బార్):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల తయారీ, వాటి ఉపయోగాలను పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షంగా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చని వారికి వివి భాగా సరిపోతుందో తెలుసుకోవచ్చని, పరిశ్రమలో ఉపయోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. కొన్నిసార్లు, పరిశ్రమ సందర్శనల ద్వారా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని. ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థులకు సందర్శనలు వారి చదువు, కెరీర్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ సెంటర్‌ను సందర్శించే వరకు ఐటిఐ లో ఇంత గొప్ప అవకాశం, టెక్నాలజీ ఉందని తెలుసుకున్నామన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# కిట్స్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్



**ప్రజా దర్బార్ /హసన్ పర్తి ఆగస్టు 07:**

కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యం లో 2025–26 విద్యాసంవత్సరానికి కొత్తగా చేరిన బి. టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసంఎ ఐ సి టి ఈ మండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ (యస్ ఐ పి)ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మరియు మెకానికల్ సెమినార్ హాల్ వంటి ఐదు వేదికలపై రెండు ఇంటరాక్టివ్ ప్రాక్టికల్ సెషన్‌లను నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకటించారు. సీపీఐ ఆగస్టు 14 వరకు (ఏడు రోజులు) నిర్వహించబడుతుందని అతిథి వక్తగా వరంగల్‌కు చెందిన ప్రసిద్ధ మనస్తత్వవేత్త డాక్టర్ బారుపాటి గోపి, ప్రొఫెసర్ జయశంకర్ అవార్డు గ్రహీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని ప్రముఖ మనస్తత్వవేత్త డా బారు పాటి గోపి మాట్లాడుతూ విలువలు, సానుకూల దృక్పథం, దృష్టి, భయం, ఒత్తిడి నిర్వహణ, సర్దుబాటు, దత్తత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, నిబద్ధత, ధైర్యం, వ్యక్తిగత నైపుణ్యాలు, వశ్యత, సంఘర్షణ నిర్వహణ, వైఫల్య నిర్వహణ, మానసిక స్థితి నిర్వహణ, ఆకాంక్ష నిర్వహణ, తల్లిదండ్రుల మాటలు అంగీకారం వంటి అంశాలను హైలైట్ చేశారు. భయం ఉత్తమ శత్రువు, వ్యాఖ్యలు సాధారణం కానీ మన జీవిత సృష్టి చాలా అందంగా ఉంటుంది. ప్రతి రోజు ఉత్తమ రోజు. భయ సంక్షోభాలను విడిచిపెట్టి, అందమైన జీవితాన్ని ఆస్వాదించడం ద్వారా మరియు మీ ఉజ్వల భవిష్యత్తు కోసం తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా వాస్తవ ప్రపంచంలో జీవించడం ద్వారా మన ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ జీవితం ఒక సవాలు. దానిని స్వీకరించండి. జీవితం అంటే గెలవడానికి మరియు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను పొందడానికి, ట్రెండ్ సెట్టింగ్ టెక్నాలజీలను అలవాటు చేసుకోవడానికి ఒక సాంకేతిక విధానం. వినూత్న ఆలోచనలతో సాధన చేయడం వల్ల పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ఇంజనీర్లకు ప్రస్తుత 21వ శతాబ్దపు విద్యకు అవసరమైన నైపుణ్య సమితి ఏర్పడుతుంది, స్వీయ ప్రేరణ, పట్టుదల విజయానికి కీలకం అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, విభాగాధిపతులు, వివిధ విభాగాల డీన్స్, ఇంటర్నల్ స్పీకర్లు ప్రొఫెసర్ కె. శ్రీధర్, ప్రొఫెసర్ ఎం. శ్రీలత, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, సివిల్ ఇంజనీరింగ్ ఇన్‌ఛార్జ్ హెడ్ డాక్టర్ డి. హరికృష్ణ, డాక్టర్ పి. ప్రభాకర్ రావు, డాక్టర్ ఆర్. శ్రీకాంత్ %c% డాక్టర్ ఆర్. రమేష్, ప్రోగ్రామ్ కో-కోఆర్డినేటర్ %c% అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్, డా. డి.ప్రభాకర చారి, 1000 మందివిద్యార్థులు మరియు విద్యార్థి ప్రతినిధులు రెండు వరుస సెషన్లలో కిట్స్‌డబ్ల్యు క్యాంపస్‌లోని ఐదు వేదికల వద్ద హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంగెంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### భూభారతి, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి పరిశీలన

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై ఆగ్రహం

### ఇంక్రిమెంట్ కట్ చేయాల్సిందిగా ఆదేశించిన కలెక్టర్



**సంగెం ప్రజాదర్బార్ ఆగస్టు 7**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సంగెం మండలంలో తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శించి తనిఖీలు నిర్వహించారు. సంగెం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మండలం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీవో రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది వ్యక్తిగత రిజిస్టర్లు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ మెమో జారీ చేస్తూ, ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయాల్సిందిగా ఎంపీడీవో ను ఆదేశించారు. ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్ వివరాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, ఇ ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే ఆశ జనకంగా లేదని ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి పది రోజుల్లో పూర్తి చేసి నివేదించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల వెంట వెళ్లి లబ్ధిదారులు అందరు ఇల్లు నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. అక్కడినుండి తహసిల్ కార్యాలయాన్ని సంద ర్శించిన కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్,ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ రిజిస్టర్ పరిశీలించి, ప్రతి కార్యాలయంలో మూ మెంట్ రిజిస్టర్, టు డైరీ అడ్వాన్స్ రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. వ్యక్తిగత రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన జూనియర్ అసిస్టెంట్ ను తాఖీదులు జారీ చేసి ఇంక్రిమెంట్ నిలుపుదల చేయాలన్నారు. ఉద్యోగులు పనితీరు మెరుగు పర్చుకోవాలని సూచించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై గ్రామాల వారిగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో అన్ని మోడల్స్ లో అర్జీల పరిష్కారం, పెండింగ్, నోటీసుల జారీ పూర్తయిందా అని కలెక్టర్ తెలుసుకొని, భూభారతి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలన పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రికార్డుల గదిని పరిశీలించి క్రమపద్ధతిలో రికార్డులను ఉంచి నివేదిక పంపాలన్నారు. ఎంపీడీవో, తహసిల్ కార్యాలయాల పరిసరాలను పరిశీలించి పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎం రోగి కు మందులు ఇచ్చినట్లు గమనించిన కలెక్టర్, డాక్టర్ ఉండగా, డాక్టర్ను సంప్రదించకుండా నేరుగా రోగి కు మందులు ఇవ్వడం సరికాదని, ఏ ఎన్ ఎం కు షోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా డి ఎం హెచ్ ఎం ఆదేశించారు. పీహెచ్సీలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ వ్యాక్సినేషన్ గర్భిణులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ నిల్వలు, ఫార్మసీ ద్వారా మందుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్ ప్రతి మందు ఈ ఔషధ ద్వారానే జారీ చేయాలన్నారు.

ఫార్మసీ స్టోర్ రూమ్ లో స్టాక్ రిజిస్టర్లో పారాసెటమాల్ టాబ్లెట్స్ తగినంతగా ఉన్నప్పటికీ అధికంగా ఇండెంట్ పెట్టడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫార్మసిస్ట్ కు షో కాజ్ నోటీసు జారీ చేయాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, తాసిల్దార్ రాజ్ కుమార్ ఎమ్మార్వో రవీందర్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష

### పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రజాదర్బార్ ఆగస్టు 7**

తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని , తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని సికెఎం ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశువు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులచే తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ చేసిన నాటకం ఆకట్టుకుంది.అనంతరం బాలింతలకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీలు,బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువు పుట్టిన తప్పనిసరిగా గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్కానింగ్, వ్యాక్సిన్ వేసే సమయాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు.



ప్రభుత్వ సీకే ఎం మాసుపత్రిని పరిశీలించిన కలెక్టర్

ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పేషెంట్లకు నేరుగా అందుతున్న వైద్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వేచియుండుటకు ఏర్పాటుచేసిన బెంచీలను పరిశీలించి గర్భిణీలతో నేరుగా కుర్చీలు లేదా బెంచీలలో సౌకర్యవంతంగా ఉంటుందా అని అడిగి గర్భిణులు కోరిన మేరకు వారికి బెంచిల స్థానంలో కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షపు నీరు కారకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి బయట పరిసరాలలో కలెక్టర్ అధికారులు వైద్యులతో పరిశీలించారు. పిచ్చి చెట్లను తొలగించాలని, డ్రైన్స్ సక్రమంగా నిర్వహించాలని, ఎలుకలు రాకుండా నాలుగు రోజుల్లోగా పూర్తి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, వైద్యాధికారులు సత్యజిత్ రే పాల్గొన్నారు.

# భగవద్గీతలను పంపిణీ చేసిన వికాస్ తరంగిణి

**చర్ల ఆగస్టు 07 ప్రజా దర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శ్రీవాణి విద్యా నికేతన్ విద్యార్థులకు భగవద్గీత పఠనం కోసం100 భగవద్గీతలను వికాస తరంగిణి వాళ్ళు పాఠశాలకు గురువారం అందజేశారు.

ఈ సందర్భంగా వికాస్ తరంగిణి వాళ్లకు శ్రీ వాణి విద్యా నికేతన్ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు. సనాతన ధర్మ పరిరక్షణకు వికాస తరంగిణి వారు చేస్తున్న కృషికి మేము ధన్యవాదాలు తెలుపుతున్నాం.



### మరింత ఆదరణ పొందేలా

## చేనేత ఉత్పత్తులు తయారవ్వాలి

### వరంగల్ హనుమకొండ జిల్లాలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

### పాల్గొన్న కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్



**వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ ఆగస్టు 6**

రాష్ట్ర చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాలు ఘనంగా జరిగాయి. వరంగల్, హనుమకొండ జిల్లాలలో జరిగిన వేరువేరు కార్యక్రమాల్లో రెండు జిల్లా కలెక్టర్లు పాల్గొని చేనేత ఉత్పత్తులకు మరింత ఆదరణ చేకూర్చేలా ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత శాఖ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ కొత్తవాడ ఇందిరాగాంధీ విగ్రహం నుండి కెమిస్ట్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీను ప్రారంభించి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అనంతరం కెమిస్ట్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించి, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినారు. హనుమకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేనేత నడక ( హ్యాండ్లూమ్ వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. చేనేత నడక ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సంబంధించిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలైన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్లు మాట్లాడారు. మార్కెట్కు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు తయారు చేయాలని అన్నారు. హన్మకొండ జిల్లాలో 800 మంది నేత కార్మికులు ఉన్నారని చేనేత రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ కూడా ప్రభుత్వం చేసిందన్నారు. చేనేతను ప్రోత్సహించే విధంగా సలహాలు సూచనలు చేశారని తెలిపారు. చేనేత కార్మికులు తయారు చేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్, ఇతరత్రాలను ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని, ఇంకా ఏవైనా ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర సంస్థలు స్కూల్స్, గురుకులాలు, హాస్పిటల్స్ ఉన్నాయి కాబట్టి వాటికి కూడా డైరెక్ట్ గా చేనేత ద్వారా అందించే వీలు ఉందా అనేది ఆలోచిస్తున్నాం. చేనేత ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన టెస్కో స్టాల్స్ ను నెలకొకసారి ఐడీఓసీలో పెట్టాలన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్నాయని అందరికీ తెలియజేస్తేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దాదాపుగా 500 మంది వరకు ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, జిల్లాలో చేనేత ఉత్పత్తులు తయారవుతున్న విషయం వారికి కూడా తెలియాలన్నారు. మార్కెట్ లో వేటికి మంచి ఆదరణ ఉందో వాటిని చేనేతలు ఉత్పత్తి చేయాలని సూచించారు. మార్కెట్లో వేటికి డిమాండ్ ఉందో వాటి గురించి చేనేత కార్మికులు తెలుసుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఇచ్చేవిధంగా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయలక్ష్మి, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

### సోదరభావానికి

## ప్రతీక రక్షాబంధన్

### బ్రహ్మకుమారీస్ నిర్వాహకురాలు జ్యోతి బెహన్, సిడిపిఓ మాధురి

**నర్సంపేట,ఆగస్టు 07 (ప్రజాదర్బార్):**

రక్షాబంధన్ సోదర సోదరీమణుల ప్రేమానురాగాలకు ప్రతీక అని బ్రహ్మకుమారీస్ నిర్వాహకురాలు జ్యోతి బెహన్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మధురిమ అన్నారు. గురువారం బ్రహ్మకుమారీస్ సంస్థ నర్సంపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం పాఠశాల ఆవరణలో అంగన్వాడీ, పాఠశాల విద్యార్థులు, సిబ్బందికి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరభావం పెంపొందించే ఈ పండుగను పిల్లలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రేమ, స్నేహం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోవాలని, శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పిల్లలతో ధ్యానం చేయించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ వీరలింగం, సుభద్ర, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## చారిత్రాత్మక ఆలయాలను

# అభివృద్ధి చేయాలి

### కేంద్ర మంత్రి వినతి పత్రం అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 7.**

భూపాలపల్లి నియోజకవర్గంలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి ,కె ఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య లతో కలిసి కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రిని కోరారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయనితెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని నాపాక ఆలయం, కోటగుళ్లు,రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు.

## మండలంలో కలెక్టర్ పర్యటన



**దండేపల్లి, ఆగష్టు 7(ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలం లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, రోగులతో మాట్లాడి సదుపాయాల



వివరాలను తెలుసుకున్నారు. కర్ణపేటలోని కస్తూరిబా పాఠశాల, లింగాపూర్ మోడల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. లింగాపూర్ లోని పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించి నర్సరీని సందర్శించారు. అనంతరం ధర్మరావుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## 40 సంవత్సరాల నుంచి నోచుకోని

# తెల్ల రేషన్ కార్డు మంజూరైన వ్యక్తి

**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 07**

కామారెడ్డి జిల్లా ఉమ్మడి మాచారెడ్డి పాల్వంచ మండలం ఎల్పుగొండ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దాదాపుగా 90 మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. ఇట్టి పంపిణి కార్యక్రమం లో ఎల్పుగొండ నివాసి ఏక్బాల్ కు తను పుట్టి 40 సంవత్సరాలు పైబడిన ఇంతవరకు రేషన్ కార్డు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసే విషయఓ. ఇట్టి రేషన్ కార్డుల పంపిణీలో తనకు రేషన్ వచ్చినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజహార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ ప్రజలకుఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశాడు. కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్, దేవరాజ్, పరశురాములు, గిరిగంటి నరసింహులు, నవీన్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరూ సహకరించాలి

# ఆదర్శ పాఠశాలగా నిలవాలి

చంద్రశేఖర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 ( ప్రజా దర్బార్)**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హరిజన వాడ ప్రాథమిక ఉన్నత పాఠశాల ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు గత కొంత కాలం నుండి ఎంతో శ్రమతో పాఠశాలను జిల్లాలోని ఒక గుర్తింపుగా తీసుకుని నేడు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు ఉన్న పాఠశాలను జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమీటీ సభ్యులు గురువారం నాడు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణకు మీ మార్పుకు కారణాలు ఏమిటి అని కమీటీ సభ్యులు విచారించగా మాగేరి పాఠశాల మా మాస్టారు చంద్రశేఖర్ కృషి నెంబర్1గా విద్యార్థులు కొనియాడారు.విద్యార్థులతో ప్రత్యేకంగా పాఠశాల విధానంపై చర్చించారు. విద్యార్థులకు స్థాయికి తగ్గ విద్యా బోధనను క్రమబద్ధతతో గుణాత్మకమైన విద్యను అందిస్తున్నారని, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని బోధన అంశాలపై అదేవిధంగా మధ్యాహ్న భోజనం నాణ్యతంగా అందిస్తున్నారని విద్యార్థులు సంతోషంతో కమీటీ సభ్యుల ముందు తెలిపారు. పాఠశాల సమస్యల పైన ఉపాధ్యాయ బృందంతో చర్చించగా పాఠశాల గతంలో చాలా సమస్యలతో కూడుకున్న అంశాలను ఆ ప్రాంత ప్రజలు మరియు ప్రత్యేకించి విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్యంగా యువత పాఠశాలకు సహకరించటం వలన ఎంతో సంతోషకరమైన ఆనందాన్ని ఉపాధ్యాయ బృందం పొందుతున్నామని తెలిపారు.

పాఠశాల విద్యార్థుల కోసం బడిబాట కార్యక్రమంలో



ఉపాధ్యాయ బృందం ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థికి భరోసా ఇవ్వడం వారు సహకరించినందుకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాఠశాల జిల్లా పరిధిలోనే అడ్మిషన్ పెరిగిన వాటిలో పాఠశాల గుర్తింపులో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. కమీటీ సభ్యులకు సమస్యలపై మాట్లాడుతూ తరగతి గదులు లేనందువలన ఇబ్బందుల్లో ఉన్నామని. ప్రస్తుతానికి లో కాస్ట్ మెటీరియల్ తో షెడ్ నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కమీటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు మాదారి భోజరాజు, విశ్వం బాబు, ధ్యార పోగు వెంకటేష్, చిన్నమ్మ థామస్, కె వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

## దూది వెంకటాపురం గ్రామంలో

# కలెక్టర్ పల్లె నిద్ర కార్యక్రమం

**యాదాద్రి(భువనగిరి) ఆగస్టు 07 (ప్రజాదర్బార్)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే మార్నింగ్ వాక్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. గురువారం ఉదయం 6 గంటల నుండి కలెక్టర్ గ్రామంలోని కాలనీలోని ఇంటి ఇంటికి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ తిరగడం జరిగింది. గ్రామంలో క్షేత్రస్థాయిలో తిరిగితేనే వారి యొక్క సమస్యలు తెలుస్తాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం జరుగుతుందని,జిల్లా అధికారులందరూ రావడం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం మంచిగా ఉందన్నారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదని గ్రామస్తులు తెలుపగా, ఆర్టీసీ డిఎం కి ఫోన్ చేసి మాట్లాడటంతో గ్రామానికి బస్సు పంపించారు. గ్రామానికి ఈరోజు బస్సు రావడంతో కలెక్టర్ తో పాటు గ్రామస్థులు ప్రయాణించారు. ఈ రోజు నుండి గ్రామానికి రెండు సార్లు బస్సు సర్వీసు వస్తుంది అని చెప్పారు. గ్రామంలో ప్రధాన దారి పై డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు వరద ఇంట్లోకి వస్తుంది అని గ్రామస్తులు తెలుపడంతో వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని ,సిసి రోడ్లు లేని కాలనీలో సిసి రోడ్డు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైకుంఠధామకు బాట లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి రాగా పరిష్కరించడం జరుగుతుందని ఉన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే మీ సేవ సెంటర్ లో అప్లై చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్న ఇండ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం తరుపున ఇంటి నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మేస్త్రీ లకు కూడా ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ధరకే ఇల్లు కట్టి ఇవ్వాలని చెప్పారు. గ్రామంలో కోరుకొప్పుల వాణి విఘ్నేశ్వర ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు భూమి పూజ లో కలెక్టర్ పాల్గొనడం జరిగింది. ఇంకా నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు.



బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారందరికీ ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, అంగన్వాడి కేంద్రం చిన్నగా ఉందని, గ్రామంలో స్థలం ఉంటే అంగన్వాడీ కేంద్రాన్ని కట్టించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల తాటి చెట్టు పై నుండి జారి పడి మరణించిన గోడిసెల శ్రీ రాములు గౌడ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎక్సైజ్ అధికారికి చెప్పడం జరిగింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా గౌడ కులస్తులకు కాటమయ్య కిట్లను ఇచ్చేలా చూస్తానన్నారు. ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ లో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిజ్ఞ సమయంలో విద్యార్థులు గుణింతాలు చదవడం, ఇంగ్లీష్ లో పొడుపుకథలు తప్పుల్లేకుండా చెప్పడం చూసి స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను సన్మానించారు. స్కూలులో స్లాబ్ నుండి వర్షం పడినపుడు కురుస్తుంది అని చెప్పడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని పంచాయతీ రాజ్ ఏఈ కి సూచించారు. ప్రైమరీ స్కూల్ లోని అంగన్వాడీ స్కూల్ లో విద్యార్థులు తో కాసేపు మాట్లాడి, వారికి బిస్కట్స్ పంపిణీ చేశారు. గ్రామంలో పశు వైద్య మెడికల్ క్యాంపు ప్రారంభించిన అనంతరం గ్రామంలో ఉన్న పశు వుల కి టీకాలు ,వేయాలని వెటర్నరీ డాక్టర్లు సూచించారు నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయించారు . గ్రామస్థులు ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడికల్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు.గ్రామంలో చెరువు కట్ట వద్ద ఈత చెట్టు మొక్కలు నాటడం జరిగింది. గ్రామంలోని పీర్ల కొట్టం వెనుక రోడ్డుకు మధ్యలో ప్రమాదా కరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి, వాటి స్థానంలో సిమెంటు స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు చేయని

# ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డు

మాజీ జాతీయ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి

**మాడుగుల ఆగస్టు7( ప్రజాదర్బార్)**

ముఖ్యమంత్రిగా మన ప్రాంతానికి చెందిన ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చక విఫలమైన సీ యం గా పేరు తెచ్చుకొని మన ప్రాంతానికి తీరని అన్యాయం చేశాడని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి విమర్శలు గుప్పించారు గురువారం మాడుగుల మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో వృద్ధులకు దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలు పై ర్యాలీ మరియు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో తల్లోజు ఆచారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒక్క నెల ఆగండి కాంగ్రెస్ ప్రభుత్వం రాంగానే వృద్ధులకు నాలుగు వేలు, దివ్యాంగులకు 6 వేలు ఇస్తామని ఆశ పెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు మాట నిలబెట్టుకోకపోవడం పట్ల ఆయనది నోరా తాటి మట్ట అని బిజెపి జాతీయ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి విమర్శించారు ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులని డబ్బా కొట్టుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. ఈనెల 30 వరకు పింఛన్ల పెంపుతో పాటు నూతన పింఛన్లు, 6 గ్యారంటీలను అమలు చేయకపోతే ముఖ్యమంత్రి అత్తగారి ఊరు అయిన మాడ్గుల నుండి ఆయన స్వగ్రామాన్ని వృద్ధులతో కలిసి ముట్టడించి భారీ ఎత్తున నిరసన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ వినయ్ సాగర్ కు మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు కండె హరి ప్రసాద్, జిల్లా బిజెపి నాయకులు కాసుల వెంకటేష్, ఎస్సీ సెల్ బిజెపి నాయకులు పల్లేటి జగన్ బిజెపి నాయకులు దండు శీను, మట్ట వెంకటేష్ గౌడ్, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి మల్లేష్ గౌడ్, కాటం గౌడ్, జంగయ్య కుర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలలో అవగాహన



**అల్వాల్, ఆగస్ట్ 8 (ప్రజాదర్బార్):**

అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుత్బుల్లాపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వారు సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఆరోగ్యపరమైన సమస్యలపై అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ విజయ్, స్వప్న, అల్వాల్ ఆసుపత్రి డాక్టర్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన

# మాజీ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి



**ములుగు, ఆగస్టు 07(ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రగతి కాలనీకి చెందిన ఏలూరి వెంకట నారాయణ రెడ్డి సతీమణి పొట్లాపూర్ మాజీ సర్పంచ్ ఏలూరి సూరమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులు కాగా మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, మాజీ సర్పంచ్ కుమిత అంకిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ అధ్యక్షుడు, చెన్న విజయ్, మాజీ ఎంపిటిసిలు, భూక్య మురళి, నూనవత్ మహేష్ నాయక్, గండి కుమార్, వాంకుడోత్ రాందాస్, మహేందర్, గరిగే రఘు, దూడబోయిన శ్రీనివాస్, వాంకుడోత్ బాలు నాయక్, మహేందర్, పోరిక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి

# ప్రభుత్వం చేయూతనివ్వాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ఆగస్టు 07: ప్రజా దర్బార్ ప్రతినిధి :**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతు "నరాలను పోగులుగా చేసి..తమ రక్తాన్ని రంగులుగా అద్ది.. గుండెలను కండెలుగా మార్చి..చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి..మనిషికి నాగరికతను అందించిన.. ఘనత చేనేత కార్మికులది అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగం అన్నారు. ఆనాడు విదేశీ వస్త్రాల బహిష్కరించాలనే లక్ష్యంతో స్వదేశీ ఉద్యమాన్ని ఉదృతం చేయడంలో కీలక పాత్ర వహించరాని అన్నారు.

1905 ఆగస్టు 7న విదేశీ వస్తువుల బహిష్కరణలో కీలకపాత్ర పోషించిన రోజును జాతీయ చేనేత దినంగా ప్రకటించాలన్న మన తెలంగాణ బిడ్డ రాహుల్ ఆనంద భాస్కర్ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం మోదీ నాయకత్వంలో 2015లో అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7 గా ప్రకటించడం చేనేత రంగానికి దక్కిన గౌరవం అన్నారు.కేంద్రప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం కింద వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తూ, రుణాలు అందిస్తూ చేతి వృత్తుల వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వలసలు మాత్రం ఆగడం లేదు వారి బతుకులు మారడం లేదని అన్నారు.అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన నేతన్నలది అలాంటి నేతన్నలు ఈరోజు అన్నమో రామచంద్రా అంటూ బతుకు జీవనం కోసం గుజరాత్, మహారాష్ట్ర లకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఆగడం లేదన్నారు. నేడు చేనేత కార్మికులు బీడీ కార్మికులుగా మారుతున్న దుస్థితిని మనం చూస్తున్నా%శీ% అని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల పంపిణీలో దోపిడీకి తెరలేపి మన చేనేత కార్మికులకు మొండి చేయి చూపెట్టడం జరిగిందన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేనేత కార్మికుల బతుకు జీవనం మాత్రం మారడం లేదు కారణం వారికి ప్రభుత్వం చేయూతను అందించడంలో విఫలం చెందుతుందని. వడ్డీ లేని రుణాలు లేవని,రుణమాఫీ లేదని, చేనేత యంత్రాలకు సబ్సిడీ ఇవ్వడం లేదని, చివరికి చేనేత కార్మికులు నూలు పోగులతో ఉరేసుకోవాల్సిన దుస్థితి నేడు తెలంగాణలో ఉందని మండిపడ్డారు.చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తూ వారికి ఉపాధి కల్పిస్తూ వారికి అండగా నిలవాలని డిమాండ్ చేసారు.అనంతరం చేనేత కార్మికులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు స్వామి యాదవ్, గిరిబాబు, చేనేత సాకార సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సత్యపాల్, ప్రసాద్,విజయలక్ష్మి బిజెపి నాయకులు కిషోర్, నాగరాజు, బొట్టు వెంకటేష్, పల్నాటి కార్తీక్, వేరేందర్, రవి, లక్ష్మణ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com